వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 18 ఆగస్టు 2022

## బ్రహ్మంసాగర్ నుండి ఎడమ, కుడి కాలువలకు నీరు విడుదల



బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

తెలుగు గంగలో అంతర్భాగమైన బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుండి మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాలకు సంబంధించిన ఎడమ, కుడి కాలువల నుండి రైతాంగానికి నీటిని విడుదల చేశామని మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి, బద్వేలు శాసన సభ్యురాలు డా॥ సుధ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని, ఇప్పుడు బ్రహ్మంసాగర్ 12 టిఎంసీలు నీరు నిల్వ ఉండగా, వచ్చే సంవత్సరం నాటికి బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయి నీటితో నింపుతామని, మా ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, ఇచ్చిన వాగ్దానాలను 90 శాతం హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్సార్ పార్టీకే దక్కిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జడ్పీటీసి పోలిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు నేలటూరు సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రీ, కొడుకుపై కత్తితో దాడి

### దాడి పై అనుమానం
### విచారణ ప్రారంభించిన పోలీసులు


దాడిలో గాయపడిన శేషాద్రి రెడ్డి, కార్తీక్ రెడ్డి

బద్వేలు, ఆగస్టు 17 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆరోగ్య పురంకు చెందిన శేషాద్రి రెడ్డి, వారి కుమారుడు కార్తీక్ రెడ్డిలపై నరసాపురం పోలేరు అనే వ్యక్తి దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు ఆరోగ్యపురంకు చెందిన పోలేరు అనే వ్యక్తి ప్రతి రోజూ శేషాద్రి రెడ్డి ఇంటి ముందు నుండి వెళుతూ శేషాద్రి రెడ్డి వైపు సీరియస్‌గా చూసేవాడు. అలాగే ప్రతి రోజూ చూస్తుండడంతో శేషాద్రి రెడ్డి పోలేరును ఏదో అన్నాడనే కోపంతో మనసులో పెట్టుకొని బుధవారం తెల్లవారుజామున కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. శేషాద్రి రెడ్డి పై దాడి చేస్తుండగా కొడుకు కార్తీక్ రెడ్డి అడ్డు రావడంతో అతనిపై కూడా దాడి చేశాడు. ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో కేవలం పోలేరు అనే వ్యక్తి శేషాద్రి రెడ్డి వైపు చూస్తున్నాడనే నెపంతోనే కత్తితో దాడి చేసినట్లు సమాచారం. కత్తితో దాడి అనేది చూసినంత మాత్రాన కాదని, దీని వెనుక ఏదైనా సంఘటన ఉందా అనే విషయాలపై విచారణ చేస్తున్నారు. కానీ పోలేరు అనే వ్యక్తి ఒక విధమైన మనస్తత్వం గల వ్యక్తి అని, దాని వల్లే ఈ సంఘటన జరిగి ఉండవచ్చని చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా ఈ సంఘటనపై పూర్తి విచారణ చేయాల్సి ఉంది.

## కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జిల్లా జడ్జీ




కడప లీగల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

కడప పురుషుల కేంద్ర కారాగారాన్ని మరియు మహిళల కారాగారాన్ని బుధవారం సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ శ్రీమతి ఎస్.కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించామన్నారు. జైలు పరిసరాలను పరిశీలించారు. తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. వారి కేసు వివరాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర కారాగారంలో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వారికి వివరించారు. పారా లీగల్ క్లినిక్ విధి విధానాలు తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదుల యొక్క విధి విధానాలు తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషులు మరియు మహిళల కేంద్ర కారాగార డిప్యూటీ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంగంపేట పునరావాస గ్రామాల పనులు 3 అడుగులు ముందుకు 6 అడుగులు వెనక్కు

- పొల్యూషన్ కోరల్లో మంగంపేట కాపుపల్లె గ్రామాలు
- ఎక్కడ వేసిన పనులు అక్కడే..



ఓబులవారిపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న కాపుపల్లె, దళితవాడలు పొల్యూషన్ కోరల్లో రోజు రోజుకు ఆ గ్రామాల ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగంపేట పునరావాస గ్రామాలకు కేటాయించిన స్థలాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు జరగక 3 అడుగులు ముందుకు, 6 అడుగులు వెనక్కు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. 6 నెలల క్రితం కొంత భూమిని యుద్ధ ప్రాతిపదికన యంత్రాలతో చదును చేశారు. ఆ తరువాత ప్లాట్లు వేసేందుకు పునాది రాళ్లు గుర్తించారు. అయితే ఆ తరువాత జిల్లా వేరు కావడంతో ఆ నాటి నుంచి నేటి వరకు ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పరిహారం కోసం ఎదురుచూపులు చూసి కళ్లల్లో నీరు కారుతోందే తప్ప పరిహారం అందడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మా 3 గ్రామాలు పొల్యూషన్ కోరల్లో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నా ఇప్పటికైనా పునరావాస గ్రామాలకు కేటాయించిన స్థలాల్లో పనులు చేపట్టి ఇళ్లకు చెందిన పట్టాలు ఇచ్చి పనులు ప్రారంభించాల్సింది పోయి అదిగో పరిహారం, ఇదిగో పట్టాలంటూ అధికారులు కల్లబొల్లి కథలు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన అధికారులు పునరావాస గ్రామాల్లో పనులు చేపట్టి పునరావాస గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు పంపించే దిశగా పనులు చేపట్టాలని మంగంపేట గ్రామస్థులు కోరుతున్నారు.

## మదనపల్లె బీటి కళాశాల ప్రభుత్వ పరం



వార్త IV వ పేజీలో

## సుందర నగరంగా కడప

### - ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు



కడప కార్పొరేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

కడప నగరంలో కాలువలు, కల్వర్టులు, నిర్మాణాలు జరుగుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబులు పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో కడప నగరాన్ని విస్మరించారని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంతో పాటు జిల్లా, కడప నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. 50 డివిజన్ కార్పొరేటర్ అరుణ ప్రభ, డివిజన్ ఇన్‌ఛార్జి రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని పాలెంపల్లి ప్రధాన రహదారి వద్ద సీసీ రోడ్డు, డ్రైన్ కాలువకు శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబులు మాట్లాడుతూ 15వ ఆర్థిక నిధుల నుంచి రూ.8లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కడప నగరంలో రోడ్లు విస్తరిస్తామన్నాం, రోడ్ల డివైడర్‌లలో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని తెలిపారు. గృహాలు, వ్యాపార సముదాయాలు నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని చెప్పారు. కాలువలలో ఎప్పటికప్పుడు పూడికలు తొలగిస్తామని , మొత్తంగా కడపను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ అరుణ ప్రభ, డివిజన్ ఇన్‌ఛార్జి రాజశేఖర్, వైసీపీ నాయకులు అప్జల్‌ఖాన్, కాల్ టాక్స్ హాఫీజుల్లా, రూకా అశోక్ కుమార్‌రెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, రాజా, రమణ, కార్పొరేటర్లు షఫీ, సూర్యనారాయణ, కిరణ్, లక్ష్మీనారాయణ, రహీం, పసుపులేటి మనోజ్, రత్నకుమారి, సునీతరెడ్డి, జహీరాభాను, మున్సిపల్ ఎలక్ట్రికల్ డీఈఈ అబిద్, ఏఈ దిల్షాద్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కారుపై దూసుకెళిన లారీ

### ఉపాధ్యాయురాలు నళిని మృతి
### మెప్మా పిడితో సహా ఇరువురికి తీవ్ర గాయాలు



చింతకొమ్మదిన్నె అగస్టు:17 ప్రభాతవార్త

చిన్న కుటుంబం చీకు చింతా లేని కుటుంబం అంటారు పెద్దలు. ఇరువురు ఉద్యోగులే వారి విధులలో భాగంగా అధికారి క్యాంపుకు బయలు దేరారు. అదేదారిలో వెళ్లే మార్గంలో వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు అ అధికారి సతీమని అధికారి ప్రయనించే కారులోనే బయలు దేరింది. అ కుటుంబంపై విధి వక్రీకరించింది. మృత్యువు రూపంలో ముందుగా వెళ్లుతున్న కారును వెనకవైపు నుండి అతి వేగంగా వచ్చిన లారీ ఢీకోట్టడంతో ఉపాధ్యాయురాలు నళిని మృతి చెందింది. అమె భర్త కూడా తీవ్ర గాయాల పాలైయ్యాడు వారి ఇరువురు. బార్య భర్తలే వారికి ఒక అబ్బాయి,ఒక అమ్మాయి. నళిని మరణ వార్త తెలియగానే అకుటుంబంలో, తోటి ఉద్యోగులో విషాద చాయలు అలుము కోన్నాయి. వివరాల్లోకెలితే కడప రింగు రోడ్డు సమీపంలో పబ్బాపురం గ్రామం సమీపంలోని బిడ్జి దగ్గర బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కడప మెప్మా పిడి రామ్మోహన్‌రెడ్డి సతీమని నళిని మృతి చెందగా మరో ముగ్గురు గాయాల పాలైయ్యారు. మృతురాలు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. బుధవారం ఉదయం మెప్మా పిడి తన సిబ్బందితో పులివెందులకు విదులపై వెళ్లేందుకు కడప నుండి బయలు దేరారు.పిడి సతీమని వేంపల్లిలో జరిగే వివాహానికి అదే కారులోనే బయలు దేరింది. కడప రింగు రోడ్డు సమీపంలోకి రాగానే ముందు వెళ్తుతున్న కారును వెనక వైపునుండి వేగంగా వస్తున్న లారీ ఢీ కోట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న పి.డి. సతీమనికి తీవ్ర గాయాలు తగలడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తీసుకెళ్లగా రిమ్స్‌లో మృతి చెందింది. పి.డి. రామ్మోహన్‌రెడ్డి, ఎఓ సురేష్‌రెడ్డి, సిఓ సుబ్బారెడ్డి, డ్రైవర్ రమణారెడ్డిలు కారులో ఇరుక్క పోయారు. కారులో ఇరుక్క పోయిన మెప్మా అదికారులను వెలికి తీసేందుకు కష్ట సాద్యమైంది. సమాచారం తెలుసుకోన్న కడప డిఎస్పి వెంకటశివారెడ్డి, యస్ఐ అరున్‌రెడ్డి,ఫైర్ అదికారులు సంఘటనా స్థలానికి చేరుకోని అతికష్టం మీద కారు డోర్లను తోలగించి బయటకు తీశారు.పిడికి వెన్నుముఖకు రక్తం గడ్డ కట్టడంతో వెరుగైన చికిత్స కోరకు హైదరాబాద్ తీసుకెల్లారు.ఎఓ సురేష్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు తగలడంతో నగరంలోని ఓ ప్రవైట్ అసుపత్రికి తీసుకెల్లారు.డ్రైవర్ రమణారెడ్డిని రిమ్స్‌కు తరలించారు.ఈమేరకు సికె దిన్నె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఫైర్,పోలీసుల సేవలు అబినందనీయం-డిఎస్పి**

కారులో చిక్కుకోన్న వారిని బయటకు తీసేందుకు శ్రమించిన ఫైర్ అదికురులు, పోలీసుల పనితీరు అబినందనీయమని కడప డిఎస్పి వెంకటశివారెడ్డి అబినందించారు. కారు ప్రమాదం జరిగిన అనంతరం రెండు గంటలపాటు మెప్మా అదికారులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా సురక్షితంగా బయటకు తీయడంలో ఫైర్,పోలీసుల సేవలు అబినందనీయమని అన్నారు. ఈ కర్యక్రమంలో పోలీసులు,పర్ అధికారులు తదితరులు పాల్గోన్నారు. వారిని వెలికి తీయడంలో కృషి చేశారని అన్నారు.

## ఇంటిగ్రేటెడ్ అటెండెన్స్‌పై గురువులు గుస్సా

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ అటెండెన్స్‌పై ఉపాధ్యాయుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. టీచర్లపై ఉపాధ్యాయుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. టీచర్లపై ముప్పేట దాడికి విద్యాశాఖ సిద్ధమైంది. ఇప్పటికే సచివాలయ సిబ్బందితో పాఠశాలల్లో సమస్యలు, పర్యవేక్షణ పేరిట పెత్తనం చేయిస్తోన్న విద్యాశాఖ, ఇప్పుడు మరిన్ని చర్యలతో ఇబ్బందులు పెట్టడానికి పట్టుదలతో ఉన్నట్లు ఉపాధ్యాయవర్గాల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పలు యాప్‌లతో సతమతమవుతున్న ఉపాధ్యాయులు తాజాగా ఇంటిగ్రేటెడ్ అటెండెన్స్ మొబైల్ అప్లికేషన్ యాప్ (సిమ్స్-ఏపీ)తో ఒకింత ఒత్తిడికి లోనవడం ఖాయమని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ విధానంలో ఉపాధ్యాయులు హాజరును నమోదు చేస్తుండదా దాని స్థానంలో ఇంటి గ్రేటెడ్ అటెండెన్స్ నమోదు పద్ధతిని మంగళవారం నుంచే అమల్లోకి తెస్తున్నారు. నూతన విదానంలో టీచర్లు విద్యార్థుల హాజరు నమోదుపై మార్గదర్శకాలను వెలువరించారు. ఆ ప్రకారం ఉపాధ్యాయులు ఇక మీదట స్కూలు పని దినాల్లో ఉదయం 9 గంటలకు ఖచ్చితంగా నిర్ణీత యాప్‌లో హాజు వేయాల్సిందే. గ్రేస్ పిరియడ్ ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా ఆ యాప్ పని చేయదు. అందులో హాజరు నమోదు సాధ్యం కాదు. ఆ ప్రకారం సంబంధిత ఉపాధ్యాయుడు ఈఎల్ తీసుకున్నట్లు పరిగణిస్తారని చెబుతున్నారు. ఇంతకు ముందు గరిష్టంగా అర గంట వరకు గ్రేస్ పిరియడ్ ఉండేది. ఈ వెసులుబాటు ఇకమీదట ఉండదు. అలాగే సెలవుల విషయంలోనూ కఠినతరం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా లీవ్ మేనేజ్‌మెంట్ మాడ్యూల్‌ను అభివృద్ధి చేశారు. సెలవు కోసం ఉపాధ్యాయులు ఖచ్చితంగా దీని నుంచే తమ డీడీవోలకు దరఖాస్తు చేయడం వారి నుంచి ఆమోదం లేదా తిరస్కరణ వంటివి జరిగేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల హాజరు కూడా ఈ యాప్‌లోనే నమోదు చేసేలా వెసులుబాటు కల్పించారు. ఉదయం 10 గంటల కల్లా విద్యార్థుల హాజరు నమోదు (మిగతా IIవ పేజీలో)

## అర్ధాంతరంగా నిలిపివేసిన సీసీ రోడ్డు పనులు

### అన్ని వార్డుల్లో పనులు పూర్తి - ఆంజనేయ నగర్‌లో అర్ధాంతరంగా ఆపిన పనులు
### మండి పడుతున్న స్థానిక ప్రజలు



బద్వేలు, ఆగస్టు 17 ప్రభాతవార్త :

పట్టణ అభివృద్ధి కోసం రూ.130 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులు అన్ని వార్డుల్లో వేగవంతంగా జరుగుతున్నప్పటికీ 8వ వార్డు ఆంజనేయ నగర్‌లో అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. 8వ వార్డులో కొన్ని ప్రాంతాల్లో రోడ్డు వేసి ఒక వీధిలో మాత్రం బెడ్ వరకూ వేసి పనులు నిలిపివేయడంతో ప్రజలు మండి పడుతున్నారు. ఎందుకు నిలిపివేశారనేది తెలియరాలేదు. కానీ ప్రజలు మాత్రం పనులు నిలిపివేయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని వార్డుల్లో పనులన్నీ వేగంగా జరగడమే గాక, పూర్తయ్యే దశలో ఉన్నప్పటికీ ఆంజనేయ నగర్ బండల సందు వీధిలో పనులు నిలిపివేయడం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అక్కడ ఉండే ప్రజలు రోడ్డుతో పాటు వర్షపు నీరు వెళ్ళుటకు కాలువ కూడా వేయాలని కోరినట్లు సమాచారం. కాంట్రాక్టర్ మా త్రం కేవలం రోడ్డుకు మాత్రం సిద్ధం చేసుకున్నప్పటికీ స్థానిక ప్రజల భిన్నాభిప్రాయాల వలన రోడ్డు పనులు నిలిపివేసినట్లు సమాచారం. కావున మున్సిపల్ కమీషనర్ ప్రత్యేక దృష్టిపెట్టి రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇప్పటికి దాదాపు నెల రోజులు దాటినప్పటికీ రోడ్డు వేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఒక సారి పరిశీలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఆంజనేయ నగర్‌లోని అన్ని వీధులలోను ఇప్పటికే రోడ్లు పూర్తయినప్పటికీ ఒక్క వీధిలో నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## హంద్రీనీవా కాలువ భూసేకరణ ముమ్మరం చేయండి - ఆర్‌డీవో మురళీ



తంబళ్లపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :

తంబళ్లపల్లి మండలంలో హంద్రీనీవా కాలువ నిర్మాణానికి భూసేకరణ పనులు ముమ్మరం చేయాలని మదనపల్లి ఆర్‌డీవో మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెద్దమండ్యం మండలం నుండి కాలువ నిర్మాణ భూములను పరిశీలనలో భాగంగా తంబళ్లపల్లె తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాలువ భూగర్భ పనులకు భూసేకరణ పారదర్శకంగా నిర్వహించాలని, రైతులతో మాట్లాడి భూముల సర్వే పనులు ముమ్మరం చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కళావతి, డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ రవి, సర్వేయర్ ముబారక్ వివరణ ఇస్తూ మండలంలోని దిగువపాళెం, కొట్లపల్లి, గుండ్లపల్లి, గోపిదిన్ని, కొటాల, జుంజురపెంట పంచాయతీల్లో భూముల రీసర్వేకి ఇప్పటికే సంబంధిత రెవెన్యూ అధికారులకు విధులు అప్పగించినట్లు చెప్పారు. అనంతరం ఆర్‌డీవో ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే నిర్వహణపై రెవెన్యూ అధికారులను ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భూ రీసర్వే పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం పనిచేయాలని క్రిందిస్థాయి వీఆర్‌వో, వీఆర్ఏలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని సూచించారు.

## ఖరీఫ్ ఈ క్రాప్ బుకింగ్ పక్కాగా నమోదు చేయాలి

### జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా



రాయచోటి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ఖరీఫ్-2022 ఈ క్రాప్ పంట నమోదు వివరాలు పక్కాగా చేయాలని జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఖరీఫ్-2022,ఈ క్రాప్ బుకింగ్ పై తసిల్దార్ లు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, విఆర్‌వో లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా మాట్లాడుతూ ఖరీఫ్-2022, పంట నమోదు వివరాలు ఈనెల31 వ తేదీ లోపల పూర్తి చేయాలన్నారు. ఆగస్టు 16వ తేదీ నుంచి పంట నమోదు వివరాలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో విఆర్వోలు మాత్రమే పంట నమోదు వివరాలు సేకరించే వారిని ప్రస్తుతం జాయింట్ అజమాయిషీ కింద వీఆర్వోలు, రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జిలు సమన్వయంతో పంట నమోదు వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి తాసిల్దార్‌లు వీఆర్వోలను ఫీల్డ్‌కు పంపి పంట నమోదు వివరాలు పక్కాగా చేసే విధంగా మోనిటర్ చేయాలన్నారు. రైతులందరూ తప్పకుండా తమ పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. విఆర్వోలు సేకరించిన పంట నమోదు వివరాలను సర్వే నెంబర్ల వారీగా అడంగల్ లో కూడా బుక్ చేయాల్సి ఉంటుందన్నారు. పంట నమోదు వివరాలు అడంగల్ లో నమోదు చేయడం వల్ల ఎటువంటి తప్పులు లేకుండా ఏ రైతు ఏ పంట వేశాడు అనే వివరాలు స్పష్టంగా ఉంటాయన్నారు. ఈ క్రాప్ అప్ నందు పంట నమోదు చేసుకోవడం వల్ల పంట రుణాలు, వైయస్సార్ ఉచిత పంటల బీమా, రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. కావున ప్రతి రైతు ఈ క్రాప్ పంట నమోదుకు సంబంధించి గ్రామస్థాయి అధికారులకు సహకరించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్-2022 సంవత్సరానికి సంబంధించి వీఆర్వోలు, రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జి లు ఏ రైతు ఏ పంట వేశాడు అనే వివరాలు ఈ నెల 31వ తేదీ లోపల ఈ క్రాప్ యాప్ నందు నందు అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

**విద్యా వ్యవస్థలో సమూల మార్పులు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యకు నాంది పలికిందని, యువతకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు విస్తృత పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసిందని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. నేటి జాబ్ మార్కెట్‌లో ఇంటర్న్‌షిప్స్‌కు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో డిగ్రీ చదివే విద్యార్థుల కోసం వారిలో నైపుణ్యం పెంపొందించే దిశగా ఇంటర్న్ షిప్ కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో అన్నమయ్య జిల్లాలో డిగ్రీ కోర్సు అభ్యసిస్తున్న దాదాపు 4,000 మంది విద్యార్థులను ఇంటర్న్ షిప్ ఇవ్వడానికి యోగివేమన విశ్వవిద్యాలయం గుర్తించడం జరిగిందని, ఆ దిశగా విద్యార్థులను వివిధ శాఖలకు ఇంటర్న్ షిప్ కోసం కేటాయించడం జరుగుతుందని, ఆ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అందుకునేలా నైపుణ్యమైన ఇంటర్న్ షిప్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను జె.సి.ఆదేశించారు.

## వాలంటీర్‌లు అంటే చిన్నచూపా?

### మండలంలో ప్రతి నాయకుడు బెదిరింపు -మాట వినకుంటే ఇంటికి వెళతావ్
### నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలో నాయకుల ప్రవర్తన - అయోమయంలో వాలంటీర్‌లు



సచివాలయం ఫైల్ ఫొటో

నందలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి సచివాలయంలో వైసిపి నాయకులకు వాలంటీర్‌లు అంటే వారి ఇంటి గుమస్తాల్లా ఉన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్‌లను విపరీతమైన చిన్నచూపు చూపుతున్నారు ఎందుకో మరి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థ గురించి ఎంతో గొప్పగా చెబుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండేవారే వాలంటీర్‌లు అంటూ ప్రతి సమావేశంలో కొనియాడుతుంటారు. అందుకు భిన్నంగా మండలంలోని నాయకులు ప్రవర్తిస్తుండడం ఏమిటో అర్థం కావటంలేదు. తాము చెప్పిన వారికి తప్పకుండా పనిచేయాలని లేకుంటే మిమ్మల్ని ఇంటికి పంపుతామంటూ వాలంటర్‌లను బెదిరించడం షరామామూలుగా మారింది. సచివాలయ సిబ్బంది చేయాల్సిన కొన్ని పనులు కూడ వాలంటీర్‌లు చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేరుస్తూ నిరంతరం ప్రజల్లో ఉండే వాలంటీర్‌లను ఇలా మాటలతో బెదిరించడం ఎంత వరకు సమంజసం. మేజర్ పంచాయతిలో చోటా మోటా నాయకులు, ప్రతిఒక్కరు చెప్పిన పనిని కొంచెం ఆలస్యంగా చేసినా, సచివాలయంలో నెట్‌వర్క్ ప్రాబ్లమ్ వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని వాలంటీర్‌లు చెప్పినప్పటికి అదేదో తప్పుగా చిత్రీకరించడం మామూలుగా మారిపోయింది. దీంతో మండలంలో వాలంటీర్‌లు ఇప్పటికే చాలామంది మానేశారు. వారి స్థానంలో వచ్చిన వారికి అవగాహన తక్కువ ఉండడంతో పనులు ఇంకా ఆలస్యమవుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే వాలంటీర్ల వ్యవస్థ ఎంతో ప్రాధాన్యం సంతరించుకొంది. అటు నాయకులు, ఇటు అధికారులు తమకు నచ్చినవిధంగా వాలంటీర్‌లను వాడుకోవడం మామూలైపోయింది. నాయకులకు మాత్రం వాలంటీర్‌లు అంటే ఎదో తన ఇంటి గుమస్తాలుగా హుకుం జారీ చేయడం, మాట వినకుంటే (మిగతా IIవ పేజీలో)

## జవాన్ ఇంట విషాదం

### జవాన్ కుటుంబానికి అండగా ఉంటాం
### జవాన్ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం మంజూరు కృషి చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



సంబేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

దేవపట్ల గ్రామం అంబేద్కర్ నగర్ కు చెందిన జవాన్ దెవరింటి రాజశేఖర్ (34) అమర్నాథ్ యాత్ర లో విధులు నిర్వహించి తిరుగు ప్రయాణంలో వస్తుండగా జమ్మూ కాశ్మీర్లో జవాన్ వస్తున్న బస్సు లోయలో పడడంతో ఏడు మంది మృతి చెందిన విషయం విధితమే. వీరిలో రాజశేఖర్ ఒకరు గత 12 ఏళ్లుగా (ఇండో టిబిటన్ బార్డర్ పోలీస్) గా విధులు నివర్తిస్తున్నారు. నిరుపేద కుటుంబం చెందిన రాజశేఖర్ మృతి చెందడంతో వారి ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. ఇతనికి 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. భార్య ప్రమీల, పెద్ద కుమార్తె (11), కుమారుడు మోక్షిత్ (8) ఏడాది కుమార్తె హిమశ్రీ ఉన్నారు. మూడు నెలల క్రితం ఇంటికి వచ్చినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి డ్యూటీ కి వెళ్తున్నట్లు చెప్పాడని మధ్యాహ్నం ఒకటిన్నరకు బస్సు ప్రమాదంలో మృతి చెందినట్లు అధికారులు చెప్పడంతో ఒకసారిగా కుప్పకూలిపోయారు. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా ఎదుగుతున్న ఆ కుటుంబానికి ఉన్న ఆధారం కోల్పోవడంతో బంధువులు కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. ఇతనికి తల్లి రాములమ్మ తండ్రి చెన్నయ్య తమ్ముడు సురేష్ ఇతను డిగ్రీ వరకు చదువుకుని ఇంటి వద్ద ఉన్నారు .బ్రతుకు తెరువు కోసం ఉద్యోగం రాక కువైట్ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చెల్లెలు లావణ్య వివాహం అయినట్లు తెలిపారు. ఉమ్మడి కుటుంబం (మిగతా IIవ పేజీలో)

## సిరులు కురిపిస్తున్న బొప్పాయి

### -ఖర్చు తక్కువ - లాభం అధికం



పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

బొప్పాయి సాగు రైతుల ఇంట సిరులు కురిపిస్తున్నాయి. సాగుకు ఖర్చు తక్కువ, పంట ఎక్కువ లాభాలు వస్తుండడంతో రైతులు బొప్పాయి పంట సాగుపై ఆసక్తి కనపరుస్తున్నారు. గతంలో సీజన్‌లో మాత్రమే రైతులు పంట సాగు చేపట్టేవారు. కానీ ఇప్పుడు పట్టణాల్లో, నగరాల్లో బొప్పాయికి అధికంగా డిమాండ్ ఉండడంతో అన్ని కాలాల్లో ఈ బొప్పాయి పంటను సాగు చేస్తున్నారు. పిటిఎం మండంలోని గ్రామీణ ప్రాంతాల్లో కందుకూరు, టి.సదుం, మద్దయ్యగారిపల్లె, విసనకర్రవాండ్లపల్లె, మల్లెల వంటి గ్రామీణ పరిధిల్లో పంట పొలాల్లో బొప్పాయి సాగు ఈ ఏడాది ఎక్కువ విస్తీరణంలో సాగు చేపట్టారు. ఎకరం పొలానికి రూ.70వేలు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రెండు, మూడు సార్లు ఎరువులు, సేంద్రీయ ఎరువులతో పాటు ఆముదం పిండి, యూరియా, పోటాషియం వంటివి కూడా వేస్తారు. వీటికి సుమారు ఎకరాకు రూ.10వేలు ఖర్చు అవుతుంది. మొక్కలకు మందులు కలుపుకొని కొట్టడానికి కూలీలు,ఇతర ఖర్చులు కలిపి మరో రూ.15వేలు అదనంగా చివరకు పంటకు చేతికి అందేవరకు ఎకరాకు రూ.95వేలు ఖర్చు అవుతున్నట్లు గ్రామీణులు తెలిపారు. దిగుబడి బాగా వస్తే సుమారు అటో ఇటోగా 35టన్నుల కాయలు కొతకు వస్తాయి. సంవత్సరానికి 250టన్నులు మంచి (మిగతా IIవ పేజీలో)

# ఇంక్యుబేషన్ ప్రారంభ దశ అవకాశాలపై అవగాహన సమావేశం



కడప, ఆగస్టు 17 ప్రభాతవార్త :

స్థానిక కే ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్, ఇంటర్ప్రీనర్ ఇన్నోవేషన్ స్కిల్ కౌన్సిల్ వారి యొక్క సంయుక్త ఆధ్వర్యంలో యాక్సిలారేటర్స్ ఇంక్యు బేషన్ ప్రారంభ దశ వ్యవస్థాపకత అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు, స్టాఫ్లకు అవగాహన సమావేశాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గీతా రెడ్డి స్టేట్ చైర్ పర్సన్ ఆంధ్ర ప్రదేశ్ సి.ఐ.ఎం.ఎస్.ఎం.ఇ (సీ-ఈఓ) ఫౌండర్, యాష్మి సొల్యూషన్స్ అండ్ గ్రూప్ వైజాగ్,విద్యార్థులు, స్టాఫ్ ఉద్దేశించి మాట్లా డుతూ స్టార్ట్ అప్‌ను కెరీర్ అవకాశాలుగా ఎంచుకోవడంపై విద్యార్థులకు ప్రేరణ కల్పిస్తూ సంస్థల ప్రారంభానికి నాయకత్వం వహిస్తున్న విజయ వంతమైన స్టార్టప్ కంపెనీల యొక్క కొన్ని ఉదాహరణలతో దిశా నిర్దేశం చేశారు. బీటెక్ మొదటి ఏడాది నుంచి స్టార్ట్ అప్ కెరీర్ పై మంచి అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ ఆచార్య వి.ఎస్.ఎస్ మూర్తి కార్యక్రమం కన్వీనర్ ఆచార్య వెంకట నారాయణ (సిఆర్ఐ) సమన్వయకర్తలు డాక్టర్ నాగేశ్వరరావు, గోపి తిలక్ విద్యార్థులు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇ- పంట నమోదు తప్పనిసరి

మైదుకూరు, ఆగస్టు 17



ప్రభాతవార్త :

మైదుకూరు మండలంలోని రైతులందరూ ఎవరైతే ఖరీఫ్ పంట వేశారో వారు తప్పనిసరిగా, ఇ క్రాప్ నమోదు చేసుకోవాలి, రైతులు, విఆర్వోలను మరియు ఆర్‌బికె అసిస్టెంట్స్‌తో కాంటాక్ అయ్యి తప్పనిసరిగా రైతులు పంట నమోదు చేసుకోవాలని పి.ఎం. కిసాన్ ఇకెవైసిలు ఆగస్టు 31వ తేదీలోపల నమోదు చేసుకోవాలనా న్నరు.

# మైనార్టీల అభివృద్ధే జగన్ లక్ష్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 17



ప్రభాతవార్త :

రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం అభివృద్దే జగన్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక 24వ వార్డులో కౌన్సిలర్ షేక్ కమాల్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన కొనసాగిస్తూ మైనార్టీల పక్షపాతిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరకూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఇర్ఫాన్ భాష వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజని కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష 26వ వార్డు వైసిపి ఇన్చార్జి పాలగిరి ఖాజా కమల్ భాష స్వాకర్ భాస్కర్ ఎద్దుల రాయపరెడ్డి ఆచార్యుల కాలనీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి..

కడప కార్పొరేషన్, ఆగస్టు 17,



ప్రభాతవార్త:

కాలువలో మురికి నీరు ముందుకు కదలడం లేదు, మురుగు నీరు నిల్వ ఉన్న కారణంగా దోమల బెడద అధికంగా ఉందని, స్థానిక నివాసులు రోగాల బారిన పడుతున్నారని సామాజిక సేవా కార్యకర్త సయ్యద్ బీబీజాన్ అన్నారు. కడప నగరంలోని సాయిపేట ఆల్ఫా స్కూలు సమీపంలో ఉన్న వీధి కాల్వను తొలగించి నూతనంగా కాలువను నిర్మించడం కారణంగా మురికి నీరు ప్రవహించడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాలువను తొలగించి గతంలో ఉన్న కారణంగా దోమల ఆవాస కేంద్రంగా కాలువ మారి, మలేరియా, డెంగీ వంటి విష జ్వరాల బారిన స్థానిక నివాస స్థలాలు పడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. గత ఏడాది మా ఇంటి ప్రహరీ గోడను అన్యాయంగా కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి పాత కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని వేడుకున్నారు. అనాథలను, అభాగ్యులను ఆదుకోవాలని తపన నాలో ఉందన్నారు. సమాజ సేవ, సమాజ హితం కోరుకునే నాకు అన్యాయం జరిగిందన్నారు. మా ఇంటి ముందు ప్రస్తుతం ఉన్న కాలువ తొలగించి పాత కాలువనే మళ్లీ పునర్నిర్మించాలని అధికారులను వేడుకున్నారు.

# ఆధ్యాత్మికతతో ఐకమత్యం

## - ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున

## - జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బాలయ్య



పెండ్లిమర్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రజల్లో ఆధాయత్మిక భావాలతో ఐకమత్యం విల్లివిరుస్తోందని ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బాలయ్యలు పేర్కొన్నారు. పెండ్లిమర్రి మండలం రాళ్లపల్లి గ్రామంలో గ్రామస్థులంతా ఐకమత్యంగా నిర్మించిన నూతన రామాలయం దేవతామూర్తుల ప్రతిష్ట మహోత్సవంలో మంగళవారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాల వల్ల దేవాలయ ప్రాంగణంలో గ్రామస్థులంతా మమేకమై చేసే భజనలు ఇతర ఆధ్యాత్మిక చర్చలు కారణంగా ప్రజల్లో భక్తి భావాలు పెంపొంది గ్రామాల్లో ప్రజలు మధ్య కక్షలు కార్పన్యాలు తొలగిపోయి శాంతి సౌభాగ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ చంద్రారెడ్డి, మమ్ముసిద్దుపల్లె శివశంకర్‌రెడ్డి, రాళ్లపల్లె బ్రహ్మంరెడ్డి పాల్గొన్నారు.

# రికార్డులు తనిఖీ చేసిన జమ్మలమడుగు ఆర్డీవో

పెండ్లిమర్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం ఎస్.రామాపురం చెందిన భూ రీ సర్వే రికార్డులను జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజును వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ రీ సర్వే సంబంధించి రికార్డులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గంగయ్య, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్నదానం

కడప, ఆగస్టు 17



ప్రభాతవార్త :

కడప స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదన్ లోని చిన్నారులకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న పిల్లలందరికీ భోజనంతో పాటు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భవించి 65 సంవత్సరాలు అయిందన్నారు. జర్నలిస్ట్‌ల సమస్యలపై యూనియన్ అలుపెరగని పోరాటం చేస్తున్నదన్నారు .ప్రజల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడంతో పాటు, ప్రజలకు సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల, న్యూస్ ఛానల్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో శ్రీనివాసులు

చాపాడు, ఆగస్టు 17 ప్రభాతవార్త :



బుధవారం మండలంలోని సోమాపురం గ్రామంలో సోమాపురం. పిచ్చిపాడు రెవెన్యూ గ్రామాలలోని భూములు నష్టపోయిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నష్టపరిహారసాయం అందించనున్నట్లు తెలిపారు. సోమాపురం రెవెన్యూ గ్రామంలో నష్టపోయిన రైతులకు 13 లక్షలు. పిచ్చి పాడు గ్రామ రెవిన్యూ పొలంలో నష్టపోయిన రైతులకు తొమ్మిది లక్షల మేరకు నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు . రహదారి పక్కన ఉన్న పొలానికి ఒక ధర. బోర్లు బావులు ఉన్న భూములకు మరొకరు రేటు ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. అందుకు సమ్మతించిన రైతులు పత్రాలను అధికారులకు అందజేస్తే ఈ నెలాఖరులోపు నష్టపరిహారం రైతుల ఖాతాల్లో జమ అయ్యేటట్లు చూస్తామన్నారు నష్టపరిహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట చాపాడు తాసిల్దార్ యామిని . సర్పంచ్ వై. శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం

## వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భూమి పూజ కార్యక్రమంలో మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 17,



ప్రభాతవార్త:

పేద ప్రజల ఆరోగ్య భద్రతే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కస్పాలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాన భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మద్దిరేవుల గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీసి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఉపాధి హామీ ఏపీవో మద్దిరేవుల సురేంద్రనాథ్‌రెడ్డి, అనంతపురం సర్పంచి వెంకట నారాయణరెడ్డి, బి.ఎర్రగుడి ఎంపీటీసీ లక్ష్మీ నారాయణ, మద్దిరేవుల ఉప సర్పంచి మద్దిరేవుల సంజీవరెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, మద్దిరేవుల ఉప సర్పంచ్ మద్దిరేవుల సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, మద్దిరేవుల రంగారెడ్డి, స్థలదాతలు జాలా కుమార్, జిల్లా శ్యామ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మద్దిరేవుల హరినాథ్‌రెడ్డి, కొండూరు సుదర్శన్‌రాజు, బాబురెడ్డి, రామకృష్ణయ్య, నారాయణ, శ్రీరాములు, అశోక్ రాజు, గుర్రయ్య, శివనారాయణ, రమణయ్య, నాగేశ్వర, బాబు తదితరులు ఉన్నారు.

# స్కాలర్షిప్‌కు ఎన్ఎస్పీ నందు నమోదు చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మార్చి 2022లో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఎంపిక అయిన విద్యార్థులు ఈ సంవత్సరం తప్పకుండా నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (ఎన్‌స్పీ) నందు తమ వివరాలను నమోదు చేసుకొనుటకు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. సెప్టెంబరు 30వ తేదీ మరియు అక్టోబర్ స్కూలు లెవెల్‌లో ధ్రువీకరణకు చివరి తేదీ అక్టోబరు 16వ తేదీ జాతీయ మానవ వనరుల శాఖ తెలిపారు. లేని యెడల వారికి ఇక ఎప్పటికి ఏ విధంగా కూడా స్కాలర్షిప్ మంజూరు కాబడదు. ఫిబ్రవరి 2021, నవంబరు 2019, 2018 సంవత్సరాలలో ఎంపిక అయిన ప్రభుత్వ పాఠశాలలు/కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలి. లేనియెడల స్కాలర్షిప్ మంజూరు కాదని కావున ఎంపికైన ప్రతి విద్యార్థి ఎట్టి పరిస్థితుల్లోనూ పోర్టల్ నందు తమ వివరాలను నమోదు చేసుకొని స్కాలర్షిప్ పొందగలరు.

# ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారం

## - తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి

పెండ్లిమర్రి, ఆగస్టు 17,



ప్రభాతవార్త:

మండలంలోని తిప్పరాజు పల్లె, సోగల పల్లె, నల్లయ్యగారిపల్లె గ్రామాల పరిధిలో బుధవారం తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజు ప్రజల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రస్తా విషయమై అర్జీ పెట్టుకోవడంతో ఆ దారి విషయమై వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. రస్తాలు, స్థలాల విషయంలో సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. అంతే గాని ఆవేశాలు లోనై గొడవలు చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రణీత, సర్వేయర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిరులు కురిపిస్తున్న బొప్పాయి

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడులు అందుతాయని తెలిపారు. ప్రస్తుత టన్ను రూ.15వేలు ప్రకారం చూస్తే సంవత్సరం మొత్తం మీద రూ.3.50లక్షలు ఆదాయం వస్తుందన్నారు. ఖర్చులు పోనూ రూ.2.50లక్షలు ఆదాయం మిగులుతుందని రైతులు చెబుతున్నారు. అయితే బొప్పాయి పంటలకు ఎక్కువ గాలివీస్తే పంట పూర్తిగాపడిపోయి దెబ్బతింటుందన్నారు. ఈ పంటకు గరుకునేల ఎంతో ఉత్తమమైనదన్నారు. పంట కోతకు రాగానే బెంగుళూరు, చెన్నై, మదనపల్లె మార్కెట్ నుంచి బొప్పాయి కొనుగోలుకు వ్యాపారస్తులు వచ్చి వాళ్ళ కూలీలతోనే కాయనలు కోతలు చేస్తుంటారని పేర్కొన్నారు. అయితే బొప్పాయి డిమాండ్‌ను బట్టి బండ్లపై, సైకిళ్ళపై, తట్టిల్లో బుట్టల్లో సాయంత్రం, ఉదయం అన్న తేడా లేకుండా ప్యాకింగ్ చేసుకొని గ్రామాల్లోని పొలాల వద్ద అమ్మకాలు జరుపుతున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో అన్న తేడా లేకుడా అన్ని చోట్ల ఈ బొప్పాయిను కొనుగోలు చేస్తుండడంతో గిరాకీ బట్టి అన్ని సీజన్‌లలో ఈ పంట సాగు చేయకడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఎండకాలం, వర్షాకాలం, చలికాలం అన్న తేడా లేకుండా అన్ని కాలాల్లో ఈ పంటపై రైతులు మక్కువ చూపుతున్నారు. ఈ బొప్పాయి అమ్మేవారికి వ్యాపారంలో లాభాలు...తినేవాళ్ళకు ఆరోగ్యం దక్కుతుంది ఈ పంట వేసిన రైతులు కూడా లాభాల బాటలో పయనిస్తున్నారు.

# జవాన్ ఇంట విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వీరికి ఎంతో కొండంత అండగా ఉన్న రాజశేఖర్ ఒకసారి గా లేడు అన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు కుటుంబ సభ్యులు. బోరుమని వెలిపించడంతో పలువురిని కంటతడి పెట్టించింది. మృతదేహం గురువారం ఉదయం స్వగ్రామం రానున్నట్లు తెలియజేశారు. అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

**జవాన్ కుటుంబానకి పలువురు పరామర్శ**

జవాన్ రాజశేఖర్ మృతిపై అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఫోన్ ద్వారా సంతాప వ్యక్తం చేశారు. జవాన్ మృతి అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి శ్రీకాంత్ రెడ్డి తీసుకెళ్లగా సీఎం కార్యాలయం అధికారుల దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లి సైనికు వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ. 5,00,000 పరిహారాన్ని అందించేందుకు జీవో ఇవ్వనున్నారనే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన రాజశేఖర్ మృతి పై సంతాప వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధికారులు గురువారం రాజశేఖర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తారన్నారు. జమ్ము కాశ్మీర్లో బస్సు ప్రమాదంలో మృతి చెందిన జవాన్ దేవ రెంటి రాజశేఖర్ మృతి చెందడంతో బుధవారం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వాలంటీర్‌లు అంటే చిన్నచూపా?

(మొదటి పేజీ తరువాయి)

ఇంటికి సాగనంపుతామంటూ బెదిరించడం జరుగుతోంది. పంచాయతిలో ఉన్న వాలంటీర్లలో ఒక్కొక్కరిని ఒక్కోవిధంగా చూడడం జరుగుతోంది. పనిచేసే వాలంటీర్లకు గుర్తింపు లేదు. నాయకుల దగ్గర భజన చేసేవారికి మాత్రం గుర్తింపు ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం చాలా పథకాలను సచివాలయాలకు అనుసంధానం చేసింది. వాటిపై సచివాలయ సిబ్బందికి అవగాహన తక్కువ. మరి వాలంటీర్‌లకు అవగాహన ఎలా వస్తుంది, వీటిల్లో ఏవైనా తెలియదు, తెలుసుకొని చెబుతామన్నవారిని అదేదో తప్పుగా చిత్రీకరించడం, మామాట వినడంలేదంటూ నాయకులు కళ్లెర్రచేయడం జరుగుతోంది. దీనిపై వాలంటీర్‌లు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమకపడుతున్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ఇలా ఉంటే మిగతా మండలాల్లో వాలంటీర్ల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతోంది. దీనిపై అధికారులు, నాయకులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 20న ప్రొద్దుటూరులో డప్పు కళాకారుల సదస్సు

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 17ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో బుధవారం డప్పు కళాకారులసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పడిగా వెంకటరమణ, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మీనారాయణలు కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డప్పునే వృత్తిగా మలుచుకొని నేటికి జీవనం కొనసాగిస్తున్న డప్పు కళాకారులకు, కళా ప్రదర్శనలో అవకాశం లేక, ఇప్పుడొచ్చిన కొత్త పరికరాలతో డప్పు కళాకారులను పక్కకు తోసేసిన ఈ సమాజంలో వారి జీవన మనుగడ చాలా కష్టతరంగా మారిందన్నారు. అర్హత ఉన్న పింఛన్ రాక సబ్సిడీ లోన్లు లేక ప్రభుత్వ ప్రచారాలలో కళా ప్రదర్శనలు అవకాశం లేక ఇబ్బందులు పడుతున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రతి కళాకారునికి రెండు ఎకరాల పొలం, రెండు సెంట్లు స్థలం, ప్రభుత్వ గుర్తింపు కార్డులను ప్రభుత్వం అందజేయాలని కోరారు. ఈనెల 20న ప్రొద్దుటూరులో జరుగు డప్పు కళాకారుల ప్రదర్శన సదస్సులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఏరియా అ ధ్యక్షులు వి. యేసురత్నం, డప్పు కళాకారులు, ప్రసాదరావు, అల్లూరయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

# సిపిఐ కడప జిల్లా మహాసభలను విజయం చేయండి

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:




ఈనెల 20, 21, 22 తేదీల్లో పొద్దుటూరులో జరుగు 24వ జిల్లా మహాసభలు కార్మిక, కర్షక, శ్రామిక, మహిళ, బడుగు, బలహీన, వర్గాల, ఉద్యోగ, ఉపాధ్యాయ, అభ్యుదయ లౌకిక వాదులు, మేధావులు, ప్రజలందరూ సభను విజయవంతం చేయాల పోరుమామిళ్ల, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మస్తాన్, రవిలు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం, , బ్రహ్మ సాగరు పంట కాలువల సాధన కోసం, కొమరోలు నుండి పోరుమామిళ్ల మీదుగా రైల్వే మార్గం ప్రారంభించాలని, జిల్లాలోని ప్రతి చెరువుకు బ్రహ్మ సాగర్ నుండి నీళ్లు అందించాలని, యువత కు ఉపాధి కోసం పరిశ్రమ ఏర్పాటు చేయాలని, అధికంగా దళితులు ఉన్న నియోజకవర్గంలో లెదర్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, తదితర సమస్యల పరిష్కారం కొరకు జరగబోవు జిల్లా మహాసభల్లో చర్చించి సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, చంద్ర, ప్రభాకర్, రమేష్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ అటెండెన్స్‌పై గురువులు గుస్సా

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే టీచర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన జిల్లాలో మొత్తం 10860 మంది వర్కింగ్ టీచర్లు ఉండగా సోమవారం నాటికి దాదాపు 6వేల మందికి పైగా సిమ్స్ ఏపీ యాప్‌లో రిజిస్టరు అయినట్లుగా జిల్లా విద్యాశాఖకు వెల్లడించింది. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫిర్యాదు పెట్టెలను కొద్ది రోజుల్లోనే అమర్చనున్నారు. విద్యార్థులు తమ ఇబ్బందులను టటీచర్ల సమక్షంలో చెప్పేందుకు భయపడుతున్నట్లు కొందరు తల్లిదండ్రులు స్పందనలోనూ, రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు కొన్ని పాఠశాలల్లో అట్టపెట్టెలను ఫిర్యాదు పెట్టెలుగా వినియోగిస్తుండడం వాటిని సంబంధిత స్కూలు హెచ్ఎంలే తెరిచి చూడడం వల్ల ఫలితం ఉండడం లేదని అధికారులు గుర్తించారు. తాజాగా ఏర్పాటు చేస్తున్న ఫిర్యాదు పెట్టెలను ఐరన్, అల్యూమినియం లోహంతో తయారు చేయిస్తున్నారు. ఇక మీదట ఈ ఫిర్యాదు పెట్టెల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఇతరులు వేసే ఫిర్యాదులను సంబంధిత సచివాలయ మహిళా పోలీసు వారానికోసారి తెరచి అందిన ఫిర్యాదులను నేరుగా ఎంఈవోకు పంపిస్తారు. వాటి పరిష్కారానికి ఎంఈవో స్కూలు హెచ్ఎం ద్వారా చర్యలు తీసుకుంటారు. ఈ ఫిర్యాదు పైటల నిమిత్తం ఒక్కో స్కూలు నుంచి రూ.400 నేరుగా పెట్టెల తయారీదారు బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు వస్తున్న నేపథ్యంలో నియంత్రించే చర్యలను విద్యాశాఖ చేపట్టింది. ఈ క్రమంలో పాఠశాలల్లో నేలపై విద్యార్థులు కూర్చున్న ఫొటో పత్రికల్లో రావడం, ప్రభుత్వ వ్యతిరేక వార్తలు వస్తే సంబంధిత స్కూలు హెచ్ఎంలనే బాధ్యులుగా చేయడంతో పాటు అవసరమైతే సస్పెండ్ కూడా చేస్తామని విద్యాశాఖ హెచ్చరించింది. జిల్లాలో పలు స్కూళ్ల పరిధిలో ఇంటర్‌నెట్ పనిచేడం లేదని ఉపాధ్యాయులే చెబుతున్నారు. జిల్లా కేంద్రం కడప సమీపంలోనే ఉన్న పెండ్లిమర్రి మండలంలోని ఓ మారుమూల గ్రామంలోని స్కూలు పరిధిలో సిగ్నల్స్ అందడం లేదని గుర్తు చేస్తున్నారు. సి.కె.దిన్నె, ఒంటిమిట్ట మండలాల్లోని సుమారు 15 పాఠశాలలకు పైగా ఇప్పటికీ ఇంటర్నెట్ పని చేయని విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కొన్ని పాఠశాలలైతే కొండ ప్రాంతాల్లో ఉన్నందున నెట్ సిగ్నల్స్‌అందే అవకాశం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా కేటగిరి-3లో ఉన్న మారుమూల ప్రాంత పాఠశాల్లోని ఉపాధ్యాయులు సిమ్స్ ఏపీ యాప్‌లో హాజరు నమోదు ఇబ్బందేనంటున్నారు. ఈనెల 16 నుంచి మొబైల్ ఫోన్ ద్వారా ఉపాధ్యాయులు ఫేస్ సెల్ఫీలతో ఆన్‌లైన్ హాజరును నమోదు చేయాలన్ననిర్ణయంపై విద్యాశాఖ సముచిత నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. నెట్ సౌకర్యం లేని చోట, సర్వర్ సమస్యలు, ఆండ్రాయిడ్ ఫోన్లు లేని ఉపాధ్యాయులు ఆన్‌లైన్ హాజరును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. దీనిపై సీఎం జోక్యం చేసుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత నిరసనల రూపంలో వెల్లడిస్తామని హెచ్చరించారు. ఉన్నతాధికారుల నుంచి స్పష్టత వచ్చే వరకు హాజరు యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవద్దు. ఒక వేళ డౌన్‌లోడ్ చేస్తున్నా హాజరు నమోదు చేయవద్దని ఏపీ ఉపాధ్యాయ సంఘం సమాఖ్య (ఫ్యాప్టో) సూచించింది.

# గాలిమిషన్ పేలి యువకుడు మృతి

చింతకొమ్మదిన్నె అగస్టు:17 ప్రభాతవార్త



మండల పరిదిలోని మద్దిమడుగు గ్రామంలో గాలిమిషన్ పేలి హాబీబ్ (20)అనే యువకుడు అక్కడి కక్కడే మృతిచెందాడు. మృతుడు మద్దిమడుగు గ్రామానికి చెందిన వారు. వృత్తిరిత్యా గాలిమిషన్ పని చేసుకోంటూ జీవనం సాగించే వారు.రోజు వారిగా బుదవారం ఉదయం గాలి సిలిండర్‌కు గాలి నింపేందుకు మోటారు వేయడం జరిగింది.సిలిండర్ ఫుల్ అయ్యి పేలడంతో మృతునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శవన్ని పోస్టు మార్టం నిమిత్తం రివమ్స్‌కు తరలించారు.

# దోచుకో.. దాచుకో నినాదంతో జగన్ పాలన..

## - ఆమూరి బాలదాసు..

కడప వైద్య విభాగం, ఆగస్టు 17,



ప్రభాతవార్త:

జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లో బలమైన నాయకుడు కాదని, కేవలం తన తండ్రి ఇమేజ్‌తో సీఎం అయ్యాడని ఈయన పాలన బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, అవినీతిమయంతో దాచుకో.. దోచుకో అనే నినాదంతో కొనసాగుతోందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విమర్శించారు. బుధవారం ఆయన తెదేపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ దగ్గర వైసీపీ ప్లీనరీ సమావేశం జరిగిందని జగన్‌రెడ్డి మూడు సంవత్సరాల పరిపాలనలో ప్రజల సంక్షేమమం రాష్ట్ర ప్రగతి మొదలగు అంశాలపైన చర్చించాల్సింది పోయి అనేక అక్రమ కేసులో 14 నెలలు జైలు జీవితాన్ని గడిపి తన సీఎంగా కొనసాగేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ, అమిత్‌షా దయాదాక్షిణ్యాల మీద మనుగడ సాగిస్తున్న జగన్‌ను మహిళా మంత్రులు వనిత, రోజా రజని ప్లీనరీ సమావేశంలో జగన్ జపంతో సరిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాజర్ అలీ, రాష్ట్ర కార్యదర్శి సి.కె.దిన్నె నజీర్, నగర కమిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రెహమాన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి కార్యనిర్వాహక కార్యదర్శి బుర్రి రెడ్డయ్య యాదవ్, చీమకుర్తి కుమ్మరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల నుంచి వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాలి

## - జన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్

కడప వైద్య విభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని మారుతీనగర్‌లో ఉన్న జన వికాస్ కార్యాలయంలో సమితి అధ్యక్షుడు తాహిర్ మంగళవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం నందు భూకబ్జాదారుల బెడద ఎక్కువగా ఉందని అలాగే జిల్లాలో కోట్ల రూపాయల విలువ చేసే వక్ఫ్ ఆస్తులు ఒక్కొక్కటిగా అన్యాక్రాంతమవుతున్నా యని అందులో ఒకటి రాఖీబ్‌షావలి దర్గా భూమి అని వారు తెలిపారు. భూ కబ్జాదారుల నుంచి రాఖీబ్‌షావలి దర్గా భూమిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మసీదులు, దర్గాలు, పీర్లచావిడి నిర్వహణ కోసం కొందరు పెద్దలు ఎంతో ఉదారంగా విలువైన బూములు దానం ఇచ్చారని అందులో ఒకటి రాఖీబ్ షావలీ దర్గా భూమి అని ఆ భూమిని త్రిసభ్య కమిటీ సర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్‌బాషా, జిల్లా కలెక్టరు ఆదేశించాలని వారు కోరారు. వక్ఫ్ బోర్డు అధికారులు నిర్లక్ష్యం దీనికి ప్రధాన కారణమన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరియు డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, వక్ఫ్ భూములపై సమీక్ష నిర్వహించి పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో డిజిటల్ చేసి అన్యాక్రాంతం కాకుండా చూడాలని వారు ఆదేశించారని అయినా కూడా కబ్జాదారులు వాటిని పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుంటున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోటర్లకు మీటర్లు బిగిస్తే ఉద్యమిస్తాం

రాయచోటి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర రైతు సంఘం సమితి సభ్యులు రంగారెడ్డి ప్రభుత్వ హెచ్చరించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యాలయంలో రైతు సంఘం సభ్యుల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్వత పథకాలు గాలికి వదిలింది అన్నారు రాష్ట్రంలో రైతులకు అవసరమైన చెరువులు కుంటలు కాలువలు చెక్ డ్యాములు మరమ్మతులు చేయడం కానీ కొత్తవి నిర్మించడం కానీ ఈ మూడు సంవత్సరాల కాలంలో జరగలేదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వృధాగా నిధులు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు

**కార్యవర్గం ఎంపిక:** సమావేశం అనంతరం రాయచోటి మండలం రైతు సంఘం కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. రైతు సంఘం రాయచోటి మండల అధ్యక్షుడిగా లిముప్పాల వెంకటరామరాజుఉపాధ్యక్షుడిగా రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, సహాయ కార్యదర్శులుగా చలమారెడ్డి, చాన్ బాషా, రెడ్డయ్య రాజు, సుధాకర్ రాజులను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర రైతు సంఘం సమితి సభ్యులు రంగారెడ్డి తెలిపారు.

# మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హెడ్మాస్టర్, పిఇటిలు సస్పెషన్

రాయచోటి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

రాయచోటి పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డిలను జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి బుధవారం సస్పెన్షన్ చేశారు. ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థిని సర్టిఫికెట్ నిమిత్తం వచ్చినప్పుడు ఆమె పట్ల వీరు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీంతో ఇరువురిని సస్పెన్షన్ చేశారు.

**పేరు మార్చుకోబడినది**

పట్నం బాబన్న(పాతపేరు)తండ్రి: పట్నం పకీరప్ప (పాతపేరు) లేట్, డొ.నెం. 6/85, ట్యాంకు వీధి, అంగళ్ళు (గ్రా॥ పో॥) కురబలకోట మం॥,అన్నమయ్య జిల్లా. ఏ.పి. నా కొత్తపేరు పట్నం బావాజి, తండ్రి : పట్నం పక్కీర్ సాహెబ్ (కొత్తపేరు) గా మార్చుకోబడినది.

రె.నెం: 33/2022

గ్రామ పంచాయతి కార్యాలయం,
కలికిరి, తేది: 17-08-2022.

**టెండరు ప్రకటన**

అన్నమయ్య జిల్లా, కలికిరి మండలము, కలికిరి గ్రామ పంచాయతికి సంబంధించిన పారిశుధ్య పరికరములు, నీటి నిర్వహణ పరికరములు, విద్యుత్ పరికరములు మరియు ఈ దిగువ కనిన ఇతర పనులను (ఆగష్టు 2022 నుండి మార్చి 2023 వరకు) చేయుటకు ఆసక్తి కలవారు తేది: 24-08-2022 న బుధవారం ఉదయం 11-00 గంటలకు గ్రామ సందాయతి కార్యాలయంలో టెండరు షెడ్యూలు ఫారం స్వీకరించి మధ్యాహ్నం 12-00 గంటల లోపల డిపాజిట్టు చెల్లించి టెండర్ ఫారమును పూరించి షీల్డ్ కవర్ లో వుంచి టెండరు బాక్సు నందు వేయవలయునని తెలియజేయడమైనది. మధ్యాహ్నం 1-00 గంటకు టెండరుదారుల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి ఉత్తర్వులు పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడునని తెలియజేయడమైనది.

| క్రమ సంఖ్య | వివరము | టెండరు షెడ్యూలు ఖరీదు | చెల్లించవలసిన డిపాజిట్టు |
|---|---|---|---|
| 1 | ప్రజారోగ్య సామాగ్రి సరఫరా చేయుటకు | రూ.100/-లు | రూ.10,000/-లు |
| 2 | నీటి సరఫరా సామాన్లు కొనుగోలు చేయుటకు | రూ.100/-లు | రూ.15,000/-లు |
| 3 | విద్యుత్ పరికరములు సరఫరా చేయుటకు | రూ.100/-లు | రూ.15,000/-లు |
| 4 | పిడబ్ల్యుఎస్ మోటార్లు రివైన్డింగ్ మరియు రిపేరీ చేయుటకు | రూ.100/-లు | రూ.10,000/-లు |
| 5 | పారిశుధ్య కార్మికులకు అవసరమైన కొబ్బరి నూనె, సోపులు మరియు హాఫ్‌బార్ సోపులు సరఫరా చేయుటకు | రూ.100/-లు | రూ.5,000/-లు |

గమనిక: 1. ఎటువంటి ముందస్తు సమాచారము ఇవ్వకనే టెండర్లను రద్దు పరచుటకు మరియు వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.
2. ఇంకనూ ఇతర వివరములకు కార్యాలయపు పని వేళల యందు పంచాయతీ కార్యదర్శి వారిని సంప్రదించగలరు.

సం//-శ్రీ. జె. బ్రహ్మానంద రెడ్డి,
పంచాయతి కార్యదర్శి,
గ్రామ పంచాయతి, కలికిరి.

సం//-శ్రీ ఆర్. ప్రతాప్ కుమార్ రెడ్డి
సర్పంచ్
గ్రామ పంచాయతీ, కలికిరి.

## ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలి

– ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య

బద్వేలు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :



దళిత యువకుడు సుబ్రమణ్యం మృతికి కారకులైన ఎమ్మెల్సీ అనంత బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మాట్లాడుతూ గత 2 నెలల క్రితం విశాఖ జిల్లాలో వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ అయిన దళిత యువకుడు సుబ్రమణ్యంను అతి దారుణంగా చంపి తన కారులోనే సుబ్రమణ్యం ఇంటికి తీసుకెళ్ళి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పచెప్పడం చాలా దారుణమైన విషయం అన్నారు. ఈ విషయాన్ని ఖండిస్తున్నామన్నారు. పోలీసులు ఎమ్మెల్సీ అనంత బాబును రక్షించడం కోసం 90 రోజుల లోపల చార్జ్ షీట్ వేయాల్సి ఉండగా ఇప్పటి వరకూ చార్జ్ షీట్ వేయకుండా కాలయాపన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని ఛార్జ్ షీట్ వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పోలీసులను గుర్తించి వారిపై చర్యలు తీసుకొని ఎమ్మెల్సీ కు శిక్ష పడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

కడప క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప తాలూకా పోలీసుస్టేషన్ పరిధి మరియాపురంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీలో బుధవారం తాలూకా ఎస్సై ఎస్‌కేఎం హుసేన్, చిన్నచౌకు పరిధిలోని ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణ స్కూలులో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిల్లల భద్రత, బాల్య వివాహాలు, దిశ యాప్, ఈవ్ టీజింగ్, డయల్ 100, సోషల్ మీడియా మరియు సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.

## ఘనంగా చిరంజీవిముందస్తు వేడుకలు

కడప వైద్య విభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి అధ్యక్షుడు పండ్రా రంజిత్ కుమార్ సారధ్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మెగాస్టార్ డ్యాన్స్ పోటీలను బుధవారం హరిత హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా హైకోర్టు న్యాయమూర్తి గడియారం రవీంద్రనాథ్‌శర్మ, లక్ష్మీ తేజస్విలు వ్యవహరించారు. చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు ప్రదర్శించి అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలునాటడం, తదితర కార్యక్రమాలు 2 రోజుల పాటు భారీ నిర్వహిస్తున్నామన్నారు. 13 జిల్లాల్లో మెగా డ్యాన్స్ పోటీలు నిర్వహించాలని విజేతలకు బహుమతులు ప్రదానం చేయాలన్నారు. డా.విజయ్‌కృష్ణ విజయదుర్గా దేవి ఆలయం నిర్వాహకులు దుర్గాప్రసాద్‌లు, లక్ష్మీకాంత్, చంద్రారెడ్డిల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తంబిశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివాణ మందు వేయించాలి

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



గొర్రెల పెంపకందారులు క్రమం తప్పకుండా జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో బుధవారం 786 జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందు ద్వారా మూగజీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా మరణాలు తగ్గి జీవాల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. మండలంలో నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ సాదిక్‌బాషా పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకుంటాం

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ కుళాయి కనెక్షన్లు, అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకుంటామని సర్పంచి శ్రీనివాసులు అన్నారు. బుధవారం వేంపల్లె గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈవో రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు, పంచాయతీ వార్డు సభ్యులు ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను సమావేశంలో తెలిపారు. దీంతో సర్పంచి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, పోలేపల్లె గణేష్, కంతూరి వెంకటేష్, హరిప్రసాద్, ఉమర్, బికారి, బాబయ్య, సునీల్, మహేష్, బండల షుకూర్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 25వ తేదీన చలో కలెక్టరేట్

– విద్యార్థి, యువజన సంఘాల పిలుపు

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప జిల్లా విద్యార్థి యువజ న సంఘాల ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన గరంలోని గాయత్రీ టవర్స్‌లో రౌం డ్ టేబుల్ సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని విద్యార్థి యువజన సంఘాలు హాజర య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, వేణుగోపాల్, ఎన్ఎస్‌యూఐ తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ వలరాజు, ఎస్ఎఫ్ఐ రాజేంద్ర, తెలుగు యువత జియా ఉద్దీన్, చంద్రోబులరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ సుధీర్‌రెడ్డి, తెలుగు యువత శివరాం యాదవ్, ఐటీడీపీ నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థి యువజన సంక్షేమాన్ని గాలికి వదిలేసి కేవలం ప్రచార ఆర్భాటానికి పరిమితమై రాష్ట్రంలో జగన్ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టీఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏపీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఆర్ఎస్‌వైఎఫ్, ఆర్ఎస్‌యూ, ఐటీడీపీ, ఎంఆర్‌పీఎస్, ఆవీఎస్ నాయకులు తెలుగు యువత రెహమాన్, విశ్వనాథ్‌యాదవ్, వరప్రసాద్‌రెడ్డి, రామునాయుడు, హరినాథ్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నవీన్ రాయల్, అనిల్, అఫ్జల్, అఖిలపక్ష నాయకులు సుబ్బరాయుడు, జయవర్ధన్, శివకుమార్, శంకర్, దస్తగిరి, మల్లికార్జున, ప్రశాంత్, నాగేంద్ర, జగదీష్, విశ్వనాథ్, రాహుల్, శివ నాగేంద్ర, గంగాధర్, రాయుడు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాలను అమలుపరచాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాలను మరిచి ఇష్టానుసారంగా విద్యా సంస్థలు నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు రాబట్టడం, ప్రైవేట్ టీచర్ల, లెక్చరర్లకు చాలీ చాలని జీతాలు ఇవ్వడం ప్రైవేట్ టీచర్ల కష్టాన్ని దోచుకోవడం దారుణమని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంటా వెంకటయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 విద్యా చట్టం జీవోఎంఎస్ నెం.1 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కలెక్ట్ చేసిన మొత్తం ఫీజులో 50 శాతం సిబ్బందికి జీతాలు ఇవ్వాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇవ్వాలని, అంతే కాకుండా చట్ట ప్రకారం ప్రతి ప్రైవేట్ టీచర్లకు పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలి కానీ ఏ ప్రైవేట్ విద్యాసంస్థ కూడా విద్యా హక్కు చట్టాలను పాటించడం లేదని, దీని మీద విద్యా శాఖ అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా కూడా విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్ళపై విద్యాధికారులు ప్రైవేట్ టీచర్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విద్యా హక్కు చట్టాలను అమలుపరిచి ప్రైవేట్ టీచర్లకు న్యాయం చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 12 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో బుధవారం కొండయ్య అనే వ్యక్తి తన బైకులో మద్యం బాటిళ్లు తరలిస్తుండగా దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కేసీరాజు తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా దువ్వూరఉ బైపాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొండయ్య తన బైకులో 12 మద్యం బాటిల్లు తీసుకెళ్తుండడంతో వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాజుపాళెం మండలం తొండలదిన్నె గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉపాధ్యాయులకు ముఖహాజరు యాప్ పెట్టడం పిచ్చితుగ్లక్ చర్య

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ముఖహాజరు పెట్టడం పిచ్చితుగ్లక్ చర్య అని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇలాంటి చర్యల వల్ల పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లతో కుస్తీ పడుతున్నారన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తున్నారా? లేదా?, విద్యాబోధన చేస్తున్నారా? లేదా అన్న విషయాలను పర్యవేక్షించేందుకు ఎంఈవోవ్యవస్థ ఉందన్నారు. ఎంఈవో పోస్టులను ఖాళీగా ఉంచడం తగదన్నారు.

## ఘనంగా విలియం కేరి జన్మదిన వేడుకలు

కడప వైద్య విభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:




కడప ఎన్జీవో కాలనీలోని జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ప్రేయర్ హౌస్‌లో విలియం కేరీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ రెవ కె.సామ్యూల్ బాబు మరియు ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు రెవ డా.మల్లెం విజయభాసకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ విలియం కేరి జీవితం విశిష్టమైదని మరియు సుసంపన్నమైనది మరియు ఆదర్శనీయమైనదని చెప్పవచ్చున్నారు. ఇంగ్లాండ్ సమీపంలో ఓ చిన్న గ్రామంలో ఆగస్టు 17, 1761లో జన్మించారు. భారతదేశాన్ని ప్రేమించిన విలియం కేరీ ఆధునిక పితామహుడు కేరీ కలకత్తాలోని బోర్డు కళాశాలలో ఆచార్య పీఠాన్ని అధిష్ఠించిన ధన్యజీవి, గొప్ప మహనీయుడని కొనియాడారు. అనంతరం రెవ ఎం.విజయ్‌శేఖర్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ సాగర్, ఉషారాణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కడప వైద్య విభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని వైవీ స్ట్రీట్ 4రోడ్ల కూడలిలో కడప కార్పొరేషన్ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను టుటౌన్ సీఐ సయ్యద్ హాసం ఎగురవేశారు. ఈ సందర్భంగా టుటౌన్ సీఐ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల సేవలు మరువలేమన్నారు. అనంతరం సీఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం హానరబుల్ ప్రెసిడెంట్ హిదయత్ అలీఖాన్, ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్, అక్రం, జనరల్ సెక్రటరీ షేక్ ముజిబుల్లా, గోవిందు నాగరాజు, ఎంఎస్ మస్తాన్, సాదక్ మహేష్, వలీ, రఫీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనకు ఆటంకమైన యాప్‌లను రద్దు చేయాలి

రాయచోటి రూరల్, ఆగస్టు 17ప్రభాతవార్త:

బోధనకు ఆటంకంగా మారుతున్న కొత్త కొత్త యాప్‌లను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో నాయకులు తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హాజరు నమోదు చేయడానికి ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ పరికరాన్ని సరఫరా చేస్తే హాజరు నమోదుకు ఎటువంటి అభ్యంతరం లేదని, అలాగే సొంత మొబైల్ యాప్ ఇన్‌స్టాల్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారానికి రక్షణ లేదని తెలియజేస్తూ బుధవారం మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖాధికారులు యాప్‌ల భారాన్ని తగ్గించాల్సింది పోయి ఏకపక్ష నిర్ణయాలతో రోజుకు ఒక కొత్త యాప్‌ను జత చేస్తూ విద్యార్థుల బోధన సమయాన్ని హరించే విధంగా ముందుకు పోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు వెంటనే బోధనకు ఆటంకంగా మారిన యాప్‌లన్నింటిని రద్దు చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో నాయకులు జాబిర్, శివారెడ్డి, ముజాహిద్ అలీ ఖాన్, నాగముని రెడ్డి, రామకృష్ణ, అబ్దుల్ రజాక్, సబాతుర్ రహిమాన్, వీరాంజనేయులు, రెడ్డెయ్య, చిట్టిబాబు, జయన్న, జబీవుల్లా, మురళీ పాల్గొన్నారు.

## యాప్‌లతో బోధనా సమయం హరించడం తగదు

ఒంటిమిట్టఆగస్టు17ప్రభాతవార :



ప్రశాంత వాతావరణంలో బోధన చేయవలసిన ఉపాధ్యాయుల బోధనా సమయాన్ని హరించివేసే యాప్‌లపేరుతో వేదించిడం ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు తగదని జిల్లా ఫ్యాప్టో నాయకులు పాళెం మహేష్, సుదర్శన్‌రెడ్డి, హరికొండయ్యలు తెలిపారు. బోధనకు ఆటంకంగా మారుతున్న కొత్తకొత్త యాప్‌లను ప్రవేశ పెట్ట డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని తెలిపారు. బుధవారం సాయంత్రం వారుమండల విద్యాశాఖదికారి కార్యలయం ఎదుట వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదికారుల ఏక పక్ష నిర్ణయాలతో యాప్‌ల బారాన్ని తగ్గించాల్సింది పోయి రోజుకు ఒక కొత్త యాప్‌లను జత చేస్తూ విద్యార్థుల బోధన సమయాన్ని హరించే విధంగా ఏక పక్షంగా ముందుకు పోవటాన్ని తీవ్రంగా ఖిండిస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదికారులు వేంటనే బోధనకు ఆటంకంగా మరిన యాప్‌లన్నింటిని రద్దు చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మస్తానయ్య, మస్తాన్‌బాబు, సుందర్‌రాజు, ఆయ్యవారప్ప, సుబ్రమణ్యం, మహబూబ్ ఖాన్, సుదామాదవి, శివయ్య, ఎల్లారావు, ఆయ్యవారెడ్డి, కృష్ణయ్య, రామెహ్మన్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం మల్లికార్జున సర్కిల్‌లో క్షీరాభిషేకం చేశారు. ఏపిఎండిసి ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతిల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటి కళాశాల ప్రభుత్వపరం కావడం పట్ల ప్రజల ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందన్నారు. కళాశాల ప్రభుత్వపరం కావడానికి విశేషంగా కృషిచేసి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎంతో చరిత్ర కలిగిన బిటి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నట్లు జీఓ విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రసాద్‌కు ప్రసంశలు వెల్లువ

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జి.ప్రసాద్ పిసినెంబర్ 3767కు ప్రసంశలు వెల్లువులా వస్తున్నాయి. నేరగాళ్ళను పట్టుకోవడంలో ప్రసాద్ చేసిన కృషి పట్ల ఇటీవల డిఎస్‌పి రవిమనోహరాచారి, సిఐ మురళీక్రిష్ణలు అభినందించారు. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆజాదీక అమృత్ మహోత్సవంలో భాగంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్ పోలీస్ ప్రసాద్‌కు ప్రసంశాపత్రం అందజేశారు. వరుసగా ఆయనకు ప్రసంశాపత్రాలు అందజేయడం పట్ల సహచర పోలీసులు అభినందించారు.

## బాకీ డబ్బులు అడిగిన వృద్ధునిపై దాడి

మదనపల్లెక్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

బాకీ డబ్బులు చెల్లించాలని అడిగిన వృద్ధునిపై దాడి చేసిన ఘటన బుధవారం పుంగనూరు మండలంలో జరిగింది. పుంగనూరు మంగళంలో నివాసంఉంటే సుబ్రమణ్యం(60) అదే గ్రామానికిచెందిన గిరి అనేయువకునికి ఏడాది క్రితం రూ.15వేలు అప్పుగా ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోగా బాకీ ఇవ్వాలని పలుమార్లు కోరాడు. దీంతో ఆగ్రహించిన గిరి వృద్ధునిపై దాడిచేసి గాయపరిచాడు. దాడిలో గాయపడిన బాధితున్ని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నాడు. పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్యసిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన

మదనపల్లెక్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ డాక్టర్ ఆంజినేయులు మాట్లాడుతూ ఏపీజీడియే, ఏపివివిపి జేయేసి పిలుపు మేరకు కౌన్సిలింగ్, పునర్నిర్మాణ లోపాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. డాక్టర్ ఫోస్టులు భర్తీ చేయకపోవడం, సిఎస్ఎస్ పోస్టులను డిసిఎస్ అనస్థిఫియా నిలుపుకోవడంతో సహా అన్ని విభాగంలో కొనసాగించాలన్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన ఫోస్టులు ఏకరూప పంపిణీ, అన్ని డిపార్ట్‌మెంట్లకు ఎన్డీఆప్తాల్ ఆర్థో డెర్మా సైకాయాట్రి పాదాలజీ రేడియాల జీవిభాగాలు అమలు కావాన్నారు. అలాగే జీరో సర్వీస్ బదిలీలు అనుమతించబడాలన్నారు. పై డిమాండ్లను ప్రభుత్వం అమలుపరచాలన్నారు.

## ఉమ్మడి వనరులతోనే గ్రామాభివృద్ధి : ఎంపిడిఓ

కలికిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త :



పంచాయితీల్లోని గ్రామాలలో ఉన్న ఉమ్మడి వనరుల అభివృద్ధితోనే పంచాయితీలు అభివృద్ధి జరుగుతాయని ఎంపిడిఓ గంగయ్య అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎఫ్ఈఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల సంరక్షణపై పంచాయతీలలోని ఉమ్మడి వనరుల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలలోని గుట్టలను గుర్తించి వాటిని అభివృద్ధి పరిస్తే పర్యావరణం పరిరక్షించుకోవచ్చునని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఎఫ్ఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ రాణిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని నిషేదిత భూములు అదే విధంగా గుట్టలను గుర్తించేందుకు ఉమ్మడివనరుల సహకారం ఎంతో అవసరం అన్నారు. నిషేదిత భూములను గుర్తించి వాటిని అభివృద్ధి పరిచి వాటిని సంరక్షించడం వల్ల పంచాయితీలకు, బావితరాల వారికి మంచి ఆరోగ్యాన్ని, ప్రశాంతతనుకూడా ఇచ్చిన వాళ్ళం అవుతామని జిల్లా ఇన్‌చార్జ్ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో మండల ఎఫ్ఈఎఫ్ ఇన్‌చార్జ్ హసీనా, ఈఓఆర్‌డి అబ్దుల్‌కలాంఆజాద్, సర్పంచ్‌లు పలువురు పాల్గొన్నారు.

## వీసీకే పార్టీ అధ్యక్షుడు తిరుమా వలవన్ జన్మదినోత్సవం

బి.కొత్తకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :



సీనియర్ పార్లమెంటు సభ్యుడు వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు తొల్ తిరుమా వలవన్ 60వ జన్మదినోత్సవాన్ని బాస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం బి.కొత్తకోటలోని జ్యోతిచౌక్‌లో తిరుమల వలవన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బాస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా ఉపాధ్యక్షుడు సచిన్, నాయకులు కదిరప్ప, రమణ, మాధవ, మణి, వెంకటేష్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణరావు దాతృత్వం చిరస్మరణీయం

– హైస్కూల్ కమిటీ ఛైర్మన్ సురేంద్ర

తంబళ్లపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



తంబళ్లపల్లెకు చెందిన దివంగత చంగల్‌రావు, ఆదిలక్ష్మమ్మ కుమారుడు ఎన్ఆర్ఐ నాగభూషణరావు తన తల్లిదండ్రుల పేరిట విద్యార్థులుక స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం చిరస్మరణీయమని జడ్పీహైస్కూల్ ఛైర్మన్ సురేంద్ర కొనియాడారు. బుధవారం జడ్పీ హైస్కూల్‌లో పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులకు రూ.2 వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లు డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, హెడ్‌మాస్టర్ ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో విదేశాల్లో ఉండి తన జన్మస్థలంలోని విద్యార్థులు విద్యలో రాణించాలని స్కాలర్‌షిప్‌లు అందజేసిన నాగభూషణరావు దాతృత్వాన్ని కొనియాడారు. ఎన్ఆర్ఐ ప్రతినిధి రామిగానిపల్లి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ స్కాలర్‌షిప్‌ల పంపిణీ జరుగుతోందని, భవిష్యత్తులో సైతం విద్యార్థుల భవిష్యత్తు కోసం కొనసాగించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-పంటను నమోదు చేసుకోండి

వాల్మీకిపురం, ఆగస్టు 17 :ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే పంటల నమోదుకు ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.హేమలత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పంట నమోదు వలన పంటల బీమాతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ మరియు రెవిన్యూ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వారి ఆధార్ కార్డు, భూమి పాసుపుస్తకం, బాంకు అకౌంట్ వివరాలు, ఫోన్ నెంబరుతో కలిపి వారివారి సంభందిత రైతు భరోసా కేంద్రాలతో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## 24న జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయండి

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ఈనెల 24న పట్టణంలో జరిగే రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు మస్తాన్, సురేష్‌కుమార్, నాగరాజులు కోరారు. ఈ మేరకు బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో మున్సిపల్ వర్కర్లు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పదవీ విమరణ పొందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, గోపాల్, రజని, అన్నపూర్ణ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## 19న గోవర్ధన్ గిరిలో క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట, శ్రీవారినగర్ గోవర్ధన్‌గిరిలో వెలసియున్న శ్రీక్రిష్ణ ఆలయంలో ఈనెల 19న శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరగనున్నట్లు ఆలయకమిటీసభ్యులు తెలిపారు. బుధవారం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. భక్తులు వేడుకలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు. ఉదయం 5గంటల నుంచి అభిషేకాలు, హోమాలు, అర్చన, సాంస్కృతికకార్యక్రమాలు జరుగుతాయన్నారు. 6గంటలకు ఉట్ల ఉత్సవం ఉంటుందన్నారు.

## రెడ్డివారిపల్లెకు నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు

నిమ్మనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త:



మండలంలోని రెడ్డివారిపల్లెకు నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు అయినట్లు వైద్యాధికారి జులేకాబేగం తెలిపారు. స్థానిక సచివాలయం పక్కన నూతన భవనం రూ.2కోట్లతో టెండర్ల ద్వారా నిర్మంచనున్నారు. నూతన ఆసుపత్రికి 104, 108 సౌకర్యంతో పాటు ఇద్దరు డాక్టర్లను ప్రభుత్వం నియమించినున్నట్లు ఆమె తెలిపారు.

**మండలంలో వైఎస్ఆర్ పోషన్‌అభియాన్ : –**

ప్రభుత్వ ఆదేశాను సారం బుధవారం వైఎస్ఆర్ పోషన్ అభియాన్ (బాలింతలు, గర్భిణీలకు) వైరిస్కు వారిని అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పోషక పదార్థాలను అందజేయనున్నట్లు వైద్యాధికారి జులేకాబేగం తెలిపారు. మండలంలో 120మందికి కోవిడ్ టీకా వేశామన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలలోనూ పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను పరిశీలించామన్నారు. మండలంలోని తవళం ఉపకేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## ఇంటిగ్రేడెట్ యాప్ మాఫోన్‌లకు వద్దు

ఎంఈఓకు వినతిపత్రం ఇచ్చిన ఉపాధ్యాయులు

మదనపల్లెక్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ఇటీవల ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ యాప్‌పై ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎంఈఓ ప్రభాకర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నభోజన పథకం తదితర వివరాలు అప్‌లోడ్ చేసేందుకు విద్యాశాఖ ఇంటిగ్రేటెడ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ యాప్ డౌన్‌లోడు చేసుకోవడం వల్ల వ్యక్తిగత సమాచారంకు భద్రత లేకుండా పోతోందని ఈ యాప్‌ను సొంతఫోన్లలో అప్‌లోడ్ చేయలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తే విద్యార్థుల హాజరు నమోదు చేయగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పోకల మధుసూదన్, ఆర్‌వి.రమణ, సుధాకర్‌నాయుడు, నరసింహులు, గోపాల్‌నాయక్, బ్రహ్మానందం, రామాంజనేయులు, శ్రీనివాసులు, రెడ్డెప్పరెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ చేసిన కృషికి ఫలితమే ప్రశంసాపత్రం

తంబళ్లపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్యకేంద్రంలో రేయింబవళ్లు రోగులకు సేవలు అందించినందుకు గాను మెడికల్ ఆఫీసర్ హిమశైలకు 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాకేంద్రంలో ప్రశంసాపత్రం లభించినట్లు వక్తలు కొనియాడారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు, వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశంసాపత్రం గ్రహీత శైలజ మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది సహకారం, అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో ఆసుపత్రిలో సకాలంలో రోగులకు వైద్యసేవలు అందించడంలో సఫలమైనట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో సైతం ఆసుపత్రి సిబ్బంది ఇదే విధంగా సహకారం అందిస్తే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాని, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టర్లు ఆవిష్కరణ

పులివెందుల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :

సెప్టెంబరు 2వ తేదీన వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించబోయే నాటక ప్రదర్శనలకు సంబంధించి పోస్టర్లను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. వాల్మీకి సంఘం డైరెక్టరు నారాయణస్వామి ఆధ్వర్యంలో రామాంజనేయ యుద్ధం, సత్యహరిశ్చంద్ర నాటకం, గయోపాఖ్యానం వంటి నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పులివెందులలోని పాత జూనియర్ కళాశాల మైదానంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నాటక ప్రదర్శనలు చేయనున్నారు.

## నారాయణ ఇఎం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

బద్వేలు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :




పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీ కృష్ణుడు, రాధ, గోపికల, గోప బాలకులు వేషధారణలతో పలువురిని ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం రామ్మోహన్ రెడ్డి విద్యార్థులతో శ్రీ మహా విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారమైన శ్రీ కృష్ణుని జన్మదినాన్ని మనం అందరం శ్రీ కృష్ణాష్టమిగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం ఆర్ఐ రామకృష్ణ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసిన భగవంతుడు శ్రీ కృష్ణుడని కొనియాడారు. తదనంతరం ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, సంస్కృతి, సంప్రదాయాలను, పండుగల గొప్పతనాన్ని తెలుసుకోవాలన్నారు. శ్రీ కృష్ణుని జన్మ వృత్తాంతం గురించి వివరించారు. శ్రీ కృష్ణుని లీలలు మానవాళికి శుభ సందేశాలు అని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురామిరెడ్డి, పావని, లలిత, ఏవో కేశవరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న ఏపీ ఎస్సీ కమీషన్ ఛైర్ పర్సన్ రాక

బద్వేలు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ఈ నెల 19వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్ పర్సన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ బద్వేలు పట్టణానికి రావడం జరుగుతుందని దళిత సంఘాల నాయకులు నాగదాసరి చెండ్రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ 19వ తేదీ శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి బద్వేలు తాలూకాలోని 7 మండలాల ఎస్సీలందరూ హాజరై వారి వారి సమస్యల సాధన కొరకు, సమస్యల పరిష్కారం కొరకు ఏవైనా సమస్యలుంటే వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ బద్వేలుకు రావడం ప్రథమం అని, మన ప్రాంత ఎస్సీల సమస్యల సాధన కొరకు ఆయన కృషి చేస్తారని, కావున తప్పక ప్రజలందరూ హాజరై సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జాతీయ కార్యదర్శి ముత్యాల ప్రసాద్, ముళ్ళపాటి పిచ్చయ్య, సీనియర్ దళిత నాయకులు శీలం వెంకట సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, సర్పంచ్ నాగదాసరి సుబ్బరాయుడు, మురళి, శిఖామణి, నాగిపోగు ప్రసాద్, కన్వీనర్ నాగదాసరి చెండ్రాయుడు, కో-కన్వీనర్ వంకెల సుబ్బరాయుడు, ఓ.ఎస్.వి.ప్రసాద్ వ్యవహరిస్తారని తెలిపారు.

## అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేయాలి

- మార్కెట్ యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్

బద్వేలు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :



పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్ అన్నారు. మైదుకూరు అమ్మవారి శాల కమిటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి బుధవారం బాధ్యతలు చేపట్టిన సూరిశెట్టి శివ ప్రసాద్ గుప్తాను మార్కెట్ యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందించారు. అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూరిశెట్టి శివ ప్రసాద్ గుప్తా అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేయాలని, పేద ఆర్యవైశ్యులకు చేయూతనిచ్చే లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. దశరా మహోత్సవాలు కూడా విజయవంతం అయ్యే విధంగా కృషి చేస్తూ ఆర్యవైశ్యులందరితో కలిసిమెలిసి ఉంటూ కార్యక్రమాలను దిగ్విజయం చేసే విధంగా కృషి చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో పొందాలని వారిని అభినందించారు.

## విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు

గాలివీడు, ఆగస్టు 17ప్రభాతవార్త:

మండలంలో పవర్ గ్రిడ్ లైన్ మరమ్మత్తు పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా వేళల్లో స్వల్పమార్పులు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ నరేంద్రనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18, 19, 20వ తేదీల్లో మూడు రోజుల పాటు రైతులకు పగటిపూట 6 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని మండలంలోని రైతులుగమనించాలని విద్యుత్ వాడకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వ్యవసాయ, రెవెన్యూ ఆధ్వర్యంలో ఈ పంట నమోదు

దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

ప్రస్తుత వ్యవసాయ ఖరీఫ్ సీజన్‌లో ఈ ఏడాది ఈ పంట నమోదుకు ప్రభుత్వం కొత్త పద్ధతులు ప్రవేశపెట్టిందని అందులో భాగంగా వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ పంట నమోదు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంట నమోదుపై గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు వల్ల రైతులకు అనేక ప్రయోజనాలుంటాయన్నారు. ముందుగా దరఖాస్తు ద్వారా సాగు చేసిన పంటను సర్వే నెంబర్ల వారీగా తెలపాలని వాటిని వ్యవ సాయ, రెవెన్యూశాఖల వారు తమ పొలం వద్దకు వచ్చి నమోదు చేస్తారన్నారు. దీని వల్ల రైతులు పంట రుణాలు తీసుకొనేందుకు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర సౌకర్యాలుంటాయన్నారు. ఈ పంట నమోదు చేసే సమయంలో ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పుస్తకం తప్పనిసరిగా ఉంచుకోవాల న్నారు. రైతులు ఈ పంట నమోదులో తగు జాగ్రత్తలు తీసుకుంటే ఉపయోగమ న్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌వో ప్రమీల, డిప్యూటీ తహసీల్దారు షఫీ మండల వ్యవసాయ సలహారు సంఘం అధ్యక్షులు వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం

రాజంపేట అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త



రాజంపేట అన్నమాచార్య కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకునిగా పనిచేస్తున్న డి.గౌస్‌పీర్‌కు అనంతపురం జెఎన్‌టియు వారు పిహెచ్‌డి ప్రధానం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలిపారు. 'ఎ స్టడీ ఆన్ గ్రౌండ్ వాటర్ రీసోర్స్సెస్ ఫర్ హంద్రి రివర్ బేసిన్, ఆంధ్రప్రదేశ్ ఇండియా' అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందని, ఈయన డాక్టర్ ఆర్.భవాని, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం, జెఎన్‌టియు ఆధ్వర్యంలో ఈ పిహెచ్‌డి చేయడం జరిగిందని ప్రిన్సిపల్ వెల్లడించారు. వీరి పరిశోధన ఏదైన ప్రదేశంలో భూగర్భజల వనరుల గనన చేయడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు గంగిరెడ్డి, ఛైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.నరేష్‌కుమార్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకబృందం గౌస్‌పీర్‌ను అభినందించారు.

## మదనపల్లె బీటి కళాశాల ప్రభుత్వ పరం

- ఫలించిన ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా కృషి

-బీసెంట్ - థియోసఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా పేరుమార్పు

మదనపల్లె(విద్యావిభాగం), ఆగస్టు 17 ప్రభాతవార్త :



ఎప్పుడెడప్పుడా అని పట్టణ ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న చిరకాల స్వప్నం సాకారమైంది. స్వాతంత్ర్యోద్యమంలో కీలకభూమిక పోషించి, పట్టణానికే తలమానికంగా నిలిచిన చారిత్రాత్మక బిసెంట్ థియోసఫికల్ ఎయిడెడ్ కళాశాల ప్రభుత్వ పరమైంది. పాఠశాల విద్యాశాఖ కమీషనర్ పోలాభాస్కర్ బీటి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నట్లు మంగళవారం రాత్రి జీఓ విడుదల చేశారు. బిసెంట్ సెనెటరీ ట్రస్ట్(బీసిటి) ఆధ్వర్యంలో కార్యకలాపాలు కొనసాగించిన కళాశాల ఇకపై ప్రభుత్వం నియమించిన స్పెషల్ అధికారి పర్యవేక్షణలో బిసెంట్ థియోసఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా సేవలందించనున్నది. బుధవారం బిటీ కళాశాల స్పెషల్ ఆఫీసర్‌గా డాక్టర్ నాగలింగారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలుపుకుని బిటీ కళాశాలను ప్రభుత్వపరం చేసినందుకు ఎంసి జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రజలు ఆకాంక్షను సిఎం దృష్టికి తీసుకెళ్లి కార్యరూపం దాల్చడంలో విశేషంగా కృషిచేసిన ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 106ఏళ్ళ చరిత్ర కలిగిన బిసెంట్ దివ్యజ్ఞాన కళాశాల ఎందరో భావిభారత పౌరులను తీర్చిదిద్ది ఉన్నతమైన వ్యక్తులుగా సమాజానికి అందించింది. బిటి కళాశాలను ప్రభుత్వపరం చేసి విలువలైన ఆస్తులను పరిరక్షించాల్సిందిగా 2015లో ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని పూర్వవిద్యార్థులు, పట్టణ ప్రముఖులు వినతి చేవారు. స్పందించిన ఎంపి వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే విద్యారంగంలో తీసుకువచ్చిన సంస్కరణల నేపథ్యంలో ఎయిడెడ్ కళాశాలలు, పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం దిశగా జిఓ వెలువరించారు. ఈ విషయంపై ఎంపి మిథున్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరచి సెనెటరీ ట్రస్ట్ సభ్యులను వ్యక్తిగతంగా కలసి ప్రభుత్వానికి అప్పగించేందుకు ఒప్పంచారు. అంగీకారపత్రాన్ని తీసుకొని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరం చేయడంలో కీలకభూమిక పోషించారు.

**అనిబిసెంట్ ఆశయసాధనకు కృషి :-**

బిటి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించిన స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నాగలింగారెడ్డి బాధ్యతల స్వీకరణ సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణంలో విలేకర్లతో మాట్లాడుతూ మహోన్నత ఆశయంతో బిటి కళాశాలను స్థాపించిన డాక్టర్ అనిబిసెంట్ ఆశయసాధనకు కృషిచేస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు.

## చెరువులు అభివృద్ధి కోసమే అమృత్ సరోవర్ పథకం

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:



చెరువులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం అమృత్ సరోవర్ పథకాన్ని ప్రవేశపెట్టిందని డ్వామా పీడీ మద్దిలేటి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం, ఈడిగపల్లి చెరువులో ఉపాధి హామీ పథకంలో భాగంగా అమృత్ సరోవర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు చెరువులు పూడికతీత పనులు అలాగే కటవ నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. చెరువుల్లో మట్టిని రైతులకు ఉచితంగా అందజేయాలని రైతు మాత్రం మట్టి కోసం ట్రాక్టర్ బాడుగ భరించాలన్నారు. చెరువు పూడికతీతతో వర్షపు నీరు నిల్వ ఉండడానికి సమగ్ర చర్య అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారానే కటవ నిర్మాణం పనులు కూడా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ వెంకటరమణారెడ్డి, ఏపీవో పెంచలయ్య, జేఈ వెంకటపతి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

## కొండావాండ్లపల్లెలో విషాదఛాయలు

రామాపురం, ఆగస్టు 17ప్రభాతవార్త:



కడప సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మెప్మా పీడీ రామ్మోహన్‌రెడ్డి సతీమణి నళినిదేవి మృతి చెందిన సంఘటన కొండావాండ్ల పల్లెలో గ్రామస్తులు ఒకసారిగా దావాలంగా తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నళినికి పుట్టిన ఊరు కావడంతో లక్కిరెడ్డిపల్లె వెలుగు గురుకుల పాఠశాలలో సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయురాలుగా పనిచేసే అందరికీ సుపరిచితారాలు కావడంతో మరణ వార్త తెలియడంతో అందరూ విషాదంలో మునిగిపోయారు. నళిని, భర్త రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ఉదయం శుభకార్యాలకు వెళ్తూ దుర్మరణం చెందడంతో మరణవార్త విని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

## సచివాలయాల సిబ్బంది పని తీరు మెరుగు పడాలి

- ఏపీ టూరిజం డైరెక్టర్

ఓబులవారిపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని సచివాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది, వాలంటీర్ల పని తీరు మెరుగుపడాలని ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఓబులవారిపల్లె మండలంలోని చిన్నఓరం పాడు, ఎల్లాయపల్లె తదితర పంచాయతీల్లో ఉన్న గ్రామ సచివాలయాలను పరిశీలించి అందులోని రికార్డులను, హాజరు పట్టికలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. సిబ్బందితో ఆయన మాట్లాడుతూ అన్ని విధాలా పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడాలని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి సకాలంలో ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. వాలంటీర్లు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు సమస్యల పట్ల స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఎండీవో విజయారావు, సర్పంచులు సుబ్బమ్మ, జరుగు నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు ముక్కా రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థల సమస్య పరిష్కారం

పులివెందుల, ఆగస్టు 17, ప్రభాతవార్త :



పులివెందులలోని దోబీ కాలనీలో నెలకొన్న సమస్యను అధికారులతో మాట్లాడి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి బుధవారం పరిష్కరించారు. ఉదయాన్నే మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డితో కలిసి ఆయన పలు వార్డులలో పర్యటించారు. నగరిగుట్టలో నీటి సరఫరా మోటరును తనిఖీ చేశారు. ఇళ్ల ముందు గల యూజీడీ చాంబర్లను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. రాఘవేంద్ర హాల్ వద్ద చేపల మార్కెట్ కోసం జరుగుతున్న నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుబాలకు కమిట్మెంట్ అవార్డు ప్రధానం చేసిన డిప్యూటీ సీఎం

కడప కార్పోరేషన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :



వైసీపీ సీనియర్ నాయకులు, లీడ్స్ సంస్థ అధ్యక్షులు పెనుబాల విజయ్‌కుమార్‌కు కమిట్‌మెంట్ అవార్డును ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అందజేశారు. బుధవారం కోఆపరేటీవ్ కాలనీలోని తన అపార్ట్‌మెంట్‌లో అవార్డుతో పాటు పెనుబాల కుమారుడు బిజువేంద్ర కుమార్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పెనుబాల సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. బిషప్ ఐజాక్ వరప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న పెనుబాల దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అవార్డుకు అర్హులని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో లీడ్ సంస్థ ద్వారా అండగా నిలిచారన్నారు. పెనుబాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, బిషప్ వరప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సమాజ సేవకు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

రాయచోటి రూరల్, ఆగస్టు 17ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఎపియుడబ్ల్యుజె) 65వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వైద్యులు ఎన్.ఆర్.భాస్కర్‌రెడ్డి, ఖదీర్‌బాబుల చేతుల మీదుగా ఆసుపత్రిలోని పలు వార్డులలోని పేషంట్లకు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారం కోసం జర్నలిస్టులు కృషి చేస్తున్నారన్నారు. తమ సంఘం ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట

చిన్నమండెం, ఆగస్టు 17ప్రభాతవార్త:



మండలంలోని పడమటి కోన గ్రామం తవటపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బొడిచర్ల రామూర్తి స్వామి, తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరిదేవి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా వేలాది మంది భక్తుల మధ్య జరిగింది. ఈ ప్రతిష్ట మూడు రోజులుగా భక్తాదులు మధ్య వేద విద్యా దురందురులు, ప్రాజ్ఞుల మంత్రోత్సరణలు, హోమాలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పలువురు ప్రముఖులు, నాయకులు, ప్రజలు తరలివచ్చారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారిని పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రజలకు దర్శనం కల్పించారు. భక్తులు కొబ్బరికాయలు కట్టి చల్లంగా చూడు తల్లి అంటూ మొక్కుకొన్నారు. వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. అమ్మవారికి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్టకు మండల వాసులే కాక మదనపల్లె, బెంగళూరు తదితర ప్రాంతాల నుండి తొగట వీర క్షత్రియులు వేలాదిగా తరలివచ్చారు.

## ఆకస్మిక తనిఖీ

పుల్లంపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త

పుల్లంపేట మండలశాఖ గ్రంథాలయాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి అమీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేసిన అనంతరం పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 62 శాఖ గ్రంథాలయాలున్నాయని అందులో 25 గ్రంథాలయాలు సొంత భవనాల్లోను, 11 అద్దె భవనాల్లోను ఉన్నాయని, 26 గ్రంథాలయాలు దాతలు ఇచ్చిన ఉచిత గృహాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పుల్లంపేట శాఖ గ్రంథాలయంలో 580 మంది సభ్యత్వం తీసుకొని ఉన్నారన్నారు. పిల్లలు అయితే 50 రూపాయలు, పెద్దలు అయితే 100 రూపాయలు చొప్పున గ్రంథాలయం సభ్యత్వం తీసుకొని వారికి కావాల్సిన పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లవచ్చునన్నారు. పుల్లంపేట గ్రంథాలయంలో కొత్తగా 1200 పుస్తకాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. అందరికి కావాల్సిన దినపత్రికలను ప్రతినిత్యం గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చి ఉంచామన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు కడప - కర్నూలు జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా దువ్వూరు పోలీసు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను ఎస్పై కేసీ రాజు పరిశీలించారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా భారికేడ్లు ఏర్పాటు చేశారు.

## హెడ్మాస్టర్, పీడిలను డిస్మిస్ చేయాలి : పీడిఎస్‌యు

రాయచోటి, ఆగస్టు 17ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ చంద్రశేఖర్, ఫిజిల్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డిలను ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. పాఠశాల పూర్వపు విద్యార్థిని సర్టిఫికెట్ కొరకు వచ్చిన ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హెడ్మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్‌ను డిస్మిస్ చేయాలని ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఆందోళన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్‌యు జిల్లా కోశాధికారి జోగేశ్వర్, రాయచోటి విద్యార్థి సంఘ నాయకులు తాహిద్, అబూబకర్, వంశీ, వాహిద్, షావలి, రఫీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేవ చేసేందుకే మార్కెట్ కమిటీలు వై.ఎస్.జగన్ సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కడప మేయర్ సురేష్ బాబు

వైభవంగా మైదుకూరు మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం



మైదుకూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మార్కెట్ కమిటీలు రైతు సంక్షేమం కోసం పాటు పడాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మైదుకూరులోని కశెట్టి కల్యాణమండపంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్, పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం వైభవంగా జరిగింది. ఛైర్మన్‌గా శ్రీమన్నారాయణరెడ్డి, వైస్‌ఛైర్మన్ పుల్లగూర చెంద్రాయుడు మరో 14 మంది డైరెక్టర్లతో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు కరోనాతో రాష్ట్రం ఎన్నో కష్టనష్టాలకు గురైనా సిఎం వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి 95 శాతం హామీలను నెరవేర్చారని తెలిపారు. ముందు నాలుగు సంవత్సరాల పాటు 12,500 రూపాయలతో ప్రకటించిన రైతు భరోసాను 13,500 రూపాయలు చేయడమే గాక 5 సంవత్సరాల పాటు ఇస్తామని సిఎం చెప్పారన్నారు. కడప మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. మైదుకూరు నియోజకవర్గం వ్యవసాయ ప్రాంతమని మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులకు మేలు చేసే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎపిఐఐటి డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ మాచునూరు చంద్ర, నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, ఆగస్టు 17ప్రభాతవార్త:



మండలంలోని పడమటి కోన గ్రామం తోగటపల్లిలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి ఆలయంలో విగ్రహప్రతిష్ట సందర్భంగా మూడు రోజుల పాటు జరుగుతున్న మహోత్సవంలో చివరి రోజు ఆలయ ధర్మకర్తలు రామ్మూర్తిస్వామి, తోగటపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబుకి మండల తెలుగుయువత నాయకుడు రాంప్రసాద్‌నాయుడు ఇంటిదగ్గర ఘనమాలతో స్వాగతం పలికి కుటుంబ సభ్యులందరూ ఘనంగా సన్మానం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొని బ్యాండ్ మేళాలతో, బాణాసంచాలతో గుడి దగ్గర వరకు ర్యాలీగా కలిసి వచ్చారు. గుడి దగ్గర ప్రసాద్‌బాబుకి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలన్నారు. గ్రామంలోని ప్రజలు భక్తి మార్గాలలో నడిచి దేవాలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలతో పాటు మాజీ సర్పంచ్‌లు నారాయణ, మల్లికార్జున, మాజీ ఎంపిటిసి ప్రతాప్ నాయుడు, టిడిపి నాయకుడు మల్లికార్జున, తౌహిద్ ఖాన్, నాయుడు, సుగవాసి, శ్రీనివాసులు, లాయర్ సతీష్‌కుమార్ రెడ్డి, తాజుద్దీన్, హనుమంతు నాయుడు, రవినాయుడు, రాంప్రసాద్ నాయుడు, తంజీర్, వాజిద్, సైఫుల్లా, వెంకటశివ, వెంకటరమణ, రామచంద్ర, షాబుద్దీన్, నాగరాజనాయుడు, రెడ్డెయ్య, గోపాల్, కోటి, మన్నేరు రామాంజనేయులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జీఎంఆర్ కాలనీ, మార్లవాండ్లపల్లి, సోమలవాండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి డీటీటీ స్ప్రేయింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరునఉ నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి బాత్‌రూంలలో ఉన్న నీరును ఖాళీ చేసి ఆర బెట్టాలన్నారు. మలేరియా ఎక్కువ వచ్చిన హైరిస్క్ గ్రామాల్లో జి.హరిజనవాడ, మార్లవాండ్లపల్లె, సోమలవాండ్లపల్లె, వెలుగు స్కూలు, బి.హరిజనవాడ, గొల్లపల్లి, ఏటీపీ వడ్డెపల్లె, చెంచర్లపల్లెలో 2వ రౌండ్ డీటీడీ స్ప్రేయింగ్ చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ సహకరంచి వంద శాతం స్ప్రేయింగ్ చేయించుకుంటే 45 రోజుల వరకు డీడీటీ దోమల నివారణకు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వై.ప్రసాద్ యాదవ్, సూపర్‌వైజర్లు దేవదానం, సురేంద్ర, వైద్యసిబ్బంది రామచంద్రారెడ్డి, దీప్తి, ఆశా కళావతి పాల్గొన్నారు.

## విలు విద్యలో సత్తా చాటిన కడప క్రీడాకారులు

కడప కార్పొరేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:



వరల్డ్ ఫీల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో కడప విజయాస్ ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన కడప క్రీడాకారులు ఉదయ్‌కుమార్, సాయి శ్రీనివాస్‌లు బంగారు పతకాలు సాధించారు. యూరోప్‌లోని యుస్టోనియాలో జరిగిన వరల్డ్ ఫీల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించి కడప కీర్తిని ప్రపంచ స్థాయిలో సత్తా చాటారు. ఈ మేరకు విజయాస్ ఆర్చరీస్ అకాడమీ వ్యవస్థాపకులు, కోచ్ ఉదయ్‌కుమార్, శిష్యుడు సాయి శ్రీనివాస్‌తో కలిసి బుధవారం కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ నుంచి ర్యాలలీ నిర్వహించారు. నగరవాసులు హర్షం వ్యక్తం చేశారు. ర్యాలీని ఉద్దేశించి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మా అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. శిక్షణ కార్యక్రమాలు మెరుగుపడేలా చూస్తామన్నారు. మా వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు.

## రేపు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ ఎం. విక్టర్ ప్రసాద్ బద్వేల్‌కు రాక

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 17ప్రభాతవార్త:



రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ ఎం. విక్టర్ ప్రసాద్ శుక్రవారం బద్వేల్ పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా యాత్రను జయప్రదం చేయాలని నాయకులు ఒక ప్రకటనలో కోరారు.